హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.131	210	240
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 32.0 । కనిష్ఠం 19.4



పౌల్ట్రీ అప్రమత్తం

- ఇతర జిల్లాల్లో అంతుచిక్కని వ్యాధితో కోళ్లు మృత్యువాత
- ఉమ్మడి జిల్లాలో అప్రమత్తమైన పశుసంవర్ధకశాఖ
- ప్రతీ ఫాంను తనిఖీచేస్తున్న వైద్యులు
- అవసరమైతే నమూనాల సేకరణ
- వాతావరణ మార్పుతోనే కోళ్ల మృతి అని ప్రాథమిక నిర్ధారణ

నల్లగొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో అంతుచిక్కని వ్యాధులతో కోళ్లు మృత్యువాత పడుతుండటంతో ఉమ్మడి జిల్లాలో పశుసంవర్ధకశాఖ అప్రమత్తమైంది. ప్రతీ కోళ్ల ఫామ్‌ను సందర్శించాలని జిల్లా వైద్యులను రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో ఉమ్మడి జిల్లాలో వైద్యులు కోళ్ల ఫామ్‌లను తనిఖీ చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో మొత్తం 80లక్షల వరకు బ్రాయిలర్ కోళ్ల పెంపకం జరుగుతోంది. ప్రధానంగా యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా కోళ్ల ఫామ్‌లు ఉన్నాయి. ఇతర జిల్లాలో కోళ్లు మృత్యువాత పడుతుండటంతో గురువారం రాష్ట్ర పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ హైదరాబాద్‌లో కోళ్ల ఫామ్‌ల యజమానులతో సమావేశమయ్యారు. ఎప్పటికప్పుడూ సమాచారం ఇవ్వాలని ఆయన వారికి సూచించారు. ఇదిలా ఉండగా, అధికారికంగా ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోళ్లు మృతిచెందినట్టు సమాచారం లేదని వైద్యులు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని ఓ గ్రామంలో 12వేల కోళ్లకు పైగా ఇటీవల మృతిచెందినట్టు వార్తలు వచ్చాయి. అయితే దీన్ని అధికారికంగా ధ్రువీకరించలేదు. కట్టంగూరు మండలంలో రెండు రోజులు క్రితం 200 కోళ్లు మృతిచెందినట్టు సమాచారం. ఏ వ్యాధితో అవి చనిపోయాయో తేలలేదు. ఇప్పటి వరకు ఆ రైతు కోళ్ల ఫామ్ నుంచి వైద్యులు నమూనాలు సేకరించలేదు.

వాతావరణంలో మార్పే కారణమా

ఇటీవల వాతావరణంలో ఒక్కసారిగా మారింది. ఉదయం మంచు, చలి ఎక్కువగా ఉంటుండగా, ఆ తరువాత ఎండ వేడిమి అధికమైంది. అందుకే కోళ్లు మృతిచెందుతున్నట్టు తెలుస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో వాతావరణ మార్పును కోళ్ల తట్టుకోవడం లేదని మిగతా 7వ పేజీలో...

వైద్యులు కోళ్ల ఫామ్‌లను తనిఖీచేస్తున్నారు

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో పాటు రాష్ట్ర స్థాయి అధికారుల వీడియో కాన్ఫరెన్స్, ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. డాక్టర్లు, పౌల్ట్రీ రైతులతో సమావేశం నిర్వహించి వివరాలు సేకరిస్తున్నాం. ఇప్పటి వరకు జిల్లాలో ఎక్కడా కోళ్లు చనిపోలేదు. డాక్టర్లు కోళ్ల ఫామ్‌లను సందర్శించి అవసరమైతే నమూనాలు కూడా సేకరిస్తున్నారు. పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

డాక్టర్ ఖాద్రి, పశుసంవర్ధకశాఖ జేడీఏ, నల్లగొండ జిల్లా

స్థానిక సంస్థల ఎన్నికలు

ఒకేసారి



- సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం
- సర్పంచ్‌తోపాటు మండల, జడ్పీలకు ఎన్నికలు
- ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా యంత్రాంగాలకు ఆదేశాలు
- పల్లెల్లో నెలకొన్న రాజకీయ సందడి

పల్లెల్లో స్థానిక సంస్థల హడావుడి నెలకొంది. ప్రభుత్వం బీసీ కులగణన, రిజర్వేషన్లపై ప్రకటన చేయడంతో ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా రావొచ్చన్న సందేశం పార్టీ నేతల్లో మొదలైంది. అయితే రాజకీయ పార్టీల నేతలు మాత్రం మొదటగా సర్పంచుల ఎన్నికలు నిర్వహిస్తారా? మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు ఉంటాయా? అనే సందిగ్ధంలో పడ్డారు. ప్రభుత్వం మొదటగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి..., తర్వాత మిగతా వాటిని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నేతలు భావిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలపై ఇటీవల ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగాలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. అయితే ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సర్పంచ్‌తోపాటు మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు కూడా వెనువెంటనే వచ్చే అవకాశం ఉందన్న సందేశాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యంలో సర్పంచ్‌తోపాటు మండల, జడ్పీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించే అవకాశం ఉంటుందని జిల్లా అధికార యంత్రాంగం కూడా ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాయంత్రాంగం ఇప్పటికే ఓటరు జాబితాలు సిద్ధం చేసుకోగా, ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్‌తోపాటు సిబ్బంది నియామకాలపై సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని కూడా నిర్వహించింది. ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఖరారు, పోలింగ్‌స్టేషన్ల ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించింది. స్థానిక సంస్థల ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో పలు రాజకీయ పార్టీల్లోని ఆశావహుల్లోనూ హడావుడి మొదలైంది. ఈ సారి ఎలాగైనా ఎన్నికల్లో పో... టీ చే... యాలని తపన పడుతున్నారు. అయితే అధిష్ఠానాలు ఎవరికి అవకాశం ఇస్తాయని పక్కనపెడితే నేతలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై అంచనాలు వేసుకుని పల్లెల్లో పార్టీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

ప్రత్యేక అధికారుల పాలనకు ఏడాది పూర్తి

స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం పల్లెల్లో ప్రత్యేక పాలక కొనసాగుతోంది. గ్రామపంచాయతీల్లో, మండల పరిషత్ , జిల్లా పరిషత్‌ల్లోనూ ప్రత్యేక అధికారులు కొలువుదీరారు. గ్రామపంచాయతీల పదవీకాలం ముగిసి సంవత్సరం పూర్తయింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆశిస్తున్నాయి. ఓటర్ల తుది జాబితాను ప్రకటన అనంతరం రిజర్వేషన్ల వివరాలు ప్రభుత్వం ఎన్నికల సంఘానికి అందించాల్సి ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ(ఎస్సీ, ఎస్టీ, బీసీ) కలుపుకుని 50శాతం రిజర్వేషన్లు మించరాదని సుప్రీం కోర్టు ఆదేశాలున్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ ఎలాగుంటుందన్న అంశంపై స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం నిర్వహించిన కులగణన ఆధారంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుందని ప్రకటించింది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రక్రియ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో నిర్ణయించేందుకు ప్రభుత్వం.. మిగతా 7వ పేజీలో..



సమావేశంలో మాట్లాడుతున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

స్వల్పకాలిక రకాలు ఎంచుకోవాలి

జేడీఏ శ్రవణ్‌కుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రైతులు యాసంగిలో స్వల్పకాలిక రకాలను ఎంచుకొని 20 నుంచి 25 రోజుల్లో నాట్లు వేయాలని జేడీఏ పి.శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్, కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన శాస్త్రవేత్త సీహెచ్.రాజగౌడ్, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త ఎ.రాములమ్మతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో వరి నారు పోయడానికి నవంబరు 17 నుంచి డిసెంబరు 20 వరకు అనుకూలమన్నారు. అంతకంటే ముందు నారు పోయడం వల్ల పిలక దశలో చలితీవ్రత కారణంగా పైరు ఎదగక తల్లికర్ర ఈతకు వచ్చే అవకాశం ఉందన్నారు. స్వల్పకాలిక రకాలు 40 నుంచి 45 రోజులు ముదురు నాటు వేస్తే ఈ సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు దమ్ము చేసినప్పుడు డీఏపీ వేసిన తరువాత యూరియాను వేయకపోవడం వల్ల అదేవిధంగా పొలంలో భాస్వరం నిల్వలు అధికమై తల్లికర్ర ఈతకు వస్తుందన్నారు. యాసంగిలో చలి, చౌడు, నీటి ఎద్దడి, యాజమాన్య లోపంతో ఈ సమస్య తలెత్తుతుందన్నారు. తల్లికర్ర ఈతను గమనిస్తే ఎకరాకు బూస్టర్ డోస్‌గా 30 నుంచి 35కిలోల యూరియా వేయాలన్నారు. జింక్‌లోపాన్ని గమనిస్తే జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి 10రోజుల్లో రెండు మార్లు పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఎస్.శ్రీనివాస్, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : డీఈవో

వేములపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని డీఈవో భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, హాస్టల్‌ను ఆయన తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు స్వచ్ఛమైన నీటిని వినియోగిస్తూ పరిశుభ్ర భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతీ ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్‌ను కేటాయిస్తూ ఎప్పటికప్పుడు వారి సామర్థ్యాన్ని పరీక్షించాలన్నారు. ఏదైనా సబ్జెక్ట్‌లో వెనుకబడితే ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు ఎలాంటి ఆందోళన గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి : పల్లా

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో అధిక స్థానాల్లో పోటీచేసి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. బీసీ కులగణనతోపాటు ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ తీర్మానంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ ద్వారా చట్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నాయకులు పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్‌రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, లొడంగి శ్రావణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, ఆర్.అంజయ్యచారి, బొల్లురి నర్సింహ, పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



రాములబండ పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నల్లగొండ మండల పరిధిలోని రాములబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీచేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, వసతులను పరిశీలించారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. అదే విధంగా వైద్య పరీక్షలతో పాటు ఓపీ సేవలను పెంచాలని సూచించారు. డాక్టర్ ఎండి.అబ్దుల్ జమీర్ మాట్లాడుతూ, హెచ్ఆర్, స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. దీంతో ఆమె స్పందించి తక్షణమే స్టాఫ్‌ను కేటాయిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీటీవీవో డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, ఎంపీడీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం వ్యాక్సిన్ నిల్వచేయాలి

● డీఎంహెచ్‌వో శ్రీనివాస్



మునుగోడు పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

మునుగోడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రుల్లో వివిధ రకాల వ్యాక్సిన్లను నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులు, గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ వైద్య పథకాలను సక్రమంగా అమలు చేయాలని, అలసత్వం చూపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ నర్మద, డాక్టర్ మాధురి, పీహెచ్‌వో అలివేలు మంగ, హెచ్ఈవో అశ్వక్ అహ్మద్, ఆరోగ్య సహాయకులు ఎన్.అశోక్, వీరశేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బంజారాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలి

ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రాములు నాయక్

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బంజారాలకు 10 శాతం రిజర్వేషన్ కలించాలని ఆల్‌ఇండియా బంజార సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు (ఏఐబీఎస్ఎస్) సపావత్ రాములు నాయక్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. జనాభాకు తగ్గట్టుగా బంజారాలకు చట్టసభల్లో సీట్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సమ్మేళనానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించామని తెలిపారు. బంజారాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, ఏఐబీఎస్ఎస్ నాయకులు ఎల్.పాండునాయక్, భగవాన్ నాయక్, సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంగోతు ప్రవీణ్‌నాయక్, బాబునాయక్, భాస్కర్‌నాయక్, భిక్షపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో సంబంధాలు మెరుగు



కబడ్డీ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

హాలియా, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): క్రీడా పోటీలతో గ్రామాల్లో స్నేహ సంబంధాలు మెరుగవుతాయని, మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. గురువారం హాలియాలోని భారతీయ సాంస్కృతిక విద్యామందిర్‌లో 'మిషన్ పరివర్తన్ యువత తేజ'లో భాగంగా జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామీణ యువకులకు ఇలాంటి క్రీడా పోటీలు యువతను క్రమశిక్షణతో సన్మార్గంలోకి నడిపిస్తాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. 'మిషన్ పరివర్తన్ యువ తేజ' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 300 టీంలు పేర్లు నమోదు చేసుకున్నాయన్నారు. మండలాల్లో గెలుపొందిన వారికి డివిజన్ పరిధిలో, డివిజన్‌లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం ఎస్పీ కబడ్డీ ఆడి యువకులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్ఐలు గోపాల్‌రావు, ప్రసాద్, సిబ్బంది యాదయ్య, శ్రవణ్, శేఖర్, ఎంఈవో గుండా కృష్ణమూర్తి, పీఈటీలు యడవల్లి రాంబాబు, కర్తయ్య, వెంకట్‌రాంరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా 10న ధర్నా



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

సీపీఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి

దేవరకొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల 10న హైదరాబాద్‌లోని ఇందిరపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకానికి గత ఏడాది రూ.86వేల కోట్లు మాత్రమే కేటాయించి రూ.63వేల కోట్లే ఖర్చు చేశారన్నారు. ఉపాధి కూలీలకు 200రోజుల పనిదినాలు కల్పించి రూ.700 కూలీ గిట్టుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య, నాయకులు నల్ల వెంకటయ్య, రాములు, నాగరాజు, కృష్ణయ్య, విజయ్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్, బుడిగె వెంకటేష్, బిజిలి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

'తప్పుల తడకగా బీసీ కులగణన'

కట్టంగూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడకగా, గందరగోళం ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ అన్నారు. గురువారం కట్టంగూరులో విలేకర్లతో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో 98 శాతం కులగణన పూర్తయినా, అర్బన్, పట్టణ ప్రాంతాల్లో నామమాత్రంగా జరిగిందన్నారు. హైదరాబాద్‌లో 40శాతం కూడా కులగణన జరగలేదన్నారు. బీసీల రిజర్వేషన్ దెబ్బతీసేందుకు ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపిస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జానారెడ్డి కులగణనను తప్పుదోవ పట్టించారన్నారు. గందరగోళంగా మారిన కులగణన సర్వేను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎర్ర శ్రీఅలీగౌడ్, కార్యదర్శి గిరగాని భిక్షపతి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎఫ్‌ఎఫ్ ఆపన్నహస్తం

● సమాజ సేవే ఆల్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ లక్ష్యం
● ఆదర్శంగా నిలుస్తున్న యువత

వినయం లేని విద్య
సద్వినియోగం కాని ధనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థమన్న..

రామకృష్ణ పరమహంస మాటలు వారి జీవిత గమనాన్నే మార్చేశాయి. తల్లిదండ్రులు జేబు ఖర్చుల కింద ఇచ్చిన నగదుతో తోటి స్నేహితుల్లా జల్సా చేయకుండా సామాజిక సేవా బాట పట్టారు. ఏడుగురు మిత్రులు చేపట్టిన స్వచ్ఛంద సేవాయజ్ఞం 400 మంది సభ్యులకు చేరింది. నా అనే వారు లేని అనాథలు, పేదలు, ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న ఆపన్నలకు మేమున్నామంటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఆల్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)


సూర్యాపేటలోని 27వ వార్డులో అనారోగ్యానికి గురైన వ్యక్తికి చికిత్స నిమిత్తం ఆర్థికసాయం అందచేస్తున్న ఏఎఫ్‌ఎఫ్ సభ్యులు(ఫైల్‌ఫొటో)

సూర్యాపేట పట్టణానికి చెందిన అలీమోద్దీన్, ప్రవీణ్, బొమ్మిడి అశోక్, సాయిబాబు, చక్రవర్తి, రాజేష్, జిలానీ పాషా కలిసి సమాజసేవకు తన వంతు పాటుపడాలనే ఉద్దేశ్యంతో 2004లో ఆల్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్(ఏఎఫ్‌ఎఫ్)ను స్థాపించారు. డిగ్రీ విద్యనభ్యసిస్తూనే మానవతా కోణంలో సేవ చేయాలనే తలంపుతో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అంగవైకల్యం, అనారోగ్యం, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేస్తున్నారు. ఖర్చుల కోసం తల్లిదండ్రులు ఇచ్చే డబ్బుల్లో కొంత సహాయంగా అందజేస్తూ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకుంటున్నారు. అదేవిధంగా ఫౌండేషన్ సభ్యుల్లో కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ వారి వేతనాల్లో కొంత సేవకు ఇస్తున్నారు. నాడు ఏడుగురితో ప్రారంభమైన ఫౌండేషన్ 400 మంది సభ్యులకు చేరింది. వివిధ వృత్తులు, ఉద్యోగాల రీత్యా కొంత మంది వివిధ ప్రాంతాలకు వెళ్లడంతో ప్రస్తుతం 100 మంది సభ్యులతో విస్తృతంగా సేవలు అందిస్తున్నారు.

సమాజ సేవకు ముందుకురావాలి



యువత సమాజ సేవకు ముందుకు రావాలి. సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపడం వారితోనే సాధ్యం. నేటి యువత విద్యలో రాణించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుంది. ప్రతి నెలా తల్లిదండ్రులు ఇచ్చే డబ్బులను ఖర్చు చేయకుండా అందులో ఎంతోకొంత ఆపదలో ఉన్న వారికి సహాయంగా అందించాలి.

బొమ్మిడి అశోక్, ఏఎఫ్‌ఎఫ్ అధ్యక్షుడు

ప్రాణదాతలుగా..

సూర్యాపేట డివిజన్, పరిసర గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. ఆరోగ్యభద్రతపై అవగాహన సదస్సులు, జాతీయ నాయకుల జయంతిల సందర్భంగా రక్తదాన శిబిరాలు చేపడుతూ ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. ఇప్పటి వరకు 200కు పైగా రక్తదాన శిబిరాలు చేపట్టారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందించడంతో పాటు వ్యక్తిత్వ వికాస తరగతులు ఏర్పాటుచేస్తున్నారు. వరద బాధితులకు ఆర్థికసహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్స కోసం, కరువు బాధితులకు సహాయాన్ని అందిస్తూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ చేపడుతోంది. ఇవే కాకుండా వివిధ కారణాలతో ఎంతోమంది క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకూడదనే ఉద్దేశ్యంతో ఏఎఫ్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 20వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఏఎఫ్‌ఎఫ్ సేవల్లో కొన్ని...

● ఫౌండేషన్ స్థాపించిన 2004లోనే మహిళల ఆర్థిక సాధికారత సాధించేందుకు పుట్టగొడుగుల పెంపకం, కుటీర పరిశ్రమలకై శిక్షణ ఏర్పాటు చేశారు.
● 2005లో మ్యూజికల్ నైట్, ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అంధ విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు.
● 2006లో పేదవిద్యార్థుల సౌకర్యార్థం కోసం సూర్యాపేట మునిసిపల్ కార్యాలయం పక్కన ఏఎఫ్‌ఎఫ్ గ్రంథాలయాన్ని ఏర్పాటుచేశారు.
● 2008లో ఆరుగురు దివ్యాంగులకు ట్రైసైకిల్స్‌ను పంపిణీ చేశారు.
● 2014లో ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై కరపత్రాల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
● 2018లో సూర్యాపేట హైటెక్ బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు.
● 2017 ఏఎఫ్‌ఎఫ్ సేవలకు గాను అబ్దుల్ కలాం సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

ఫౌండేషన్ సేవలు విస్తృతం



ఆల్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ సేవలు మరింత విస్తృత పరుస్తాం. ఏడుగురితో మొదలై ప్రస్తుతం 400 మందితో సేవలు అందిస్తున్నాం. మేం కష్టపడి సంపాదించిన దానిలో నుంచి కొంత ఫౌండేషన్ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నాం. విద్యార్థులకు సమాజంపై అవగాహన, సేవా దృక్పథాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. కష్టాల్లో ఉన్న వారికి సాయం అందించడంలో ఉన్న సంతృప్తి మరో దానిలో లేదు.

అలీమోద్దీన్, ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు.

అమ్మకొడుతుందని ఇంటిపైకెక్కాడు

మునుగోడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఇన్ని గంటలు ఆడుకోవడానికి వెళ్లావ్, ఇంటికి రా అమ్మ కొడుతుందన్న సోదరి హెచ్చరికతో అదృశ్యమైన బాలుడి కథ సుఖాంతమైంది. పక్కింటి దాబాపైనే రాత్రంతా పడుకున్న బాలుడిని పోలీసులు గుర్తించారు. దీంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఉదంతం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలకేంద్రానికి చెందిన ఓ దంపతుల కుమారుడు(6) బుధవారం పాఠశాలకు వెళ్లి ఇంటికి రాకుండా స్నేహితులతో ఆడుకుంటున్నాడు. సాయంత్రం ఇంటికి వచ్చే క్రమంలో అతడి వద్దకు వెళ్లిన సోదరి నువ్వుఆటలు ఆడుకుంటూ ఇంటికి రావటం లేదు, అమ్మ కొడుతుందని అని చెప్పటంతో భయంతో పక్కంటి ఇంటిపైకి వెళ్లి తలదాచుకున్నాడు. భయంతో రాత్రంతా అక్కడే ఉండి, నిద్రలోకి జారుకున్నాడు. అయితే బాలుడి కోసం తల్లిదండ్రులు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన వారు గురువారం ఉదయం పోలీసులకు ఫిర్యాదుచేశారు. వెంటనే స్పందించిన చండూరు సీఐ వెంకటయ్య హుటాహుటిన ఇంటికి చేరుకుని వివరాలు సేకరిస్తూ పరిసరాలను గమనించారు. ఈ క్రమంలో పక్కింటిపై పరద మాటున తొంగిచూస్తున్న బాలుడిని గుర్తించి పట్టుకున్నారు. బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో పలువురు పోలీసులను అభినందించారు. బాలుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ వెంకటయ్యను డీఎస్పీ శివరాంరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

మైనర్ బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

భువనగిరి రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : పని కల్పిస్తామని మైనర్ బాలికను పశ్చిమబెంగాల్ నుంచి తీసుకువచ్చిన సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో గురువారం వెలుగుచూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాష్ట్రం దక్షిణ్ దినాజిపూరి జిల్లాకు చెందిన 14ఏళ్ల బాలికను అదే ప్రాంతానికి చెందిన అప్సనా కాతూన్ మాయమాటలు చెప్పి హైదరాబాద్‌లో పని ఇప్పిస్తామని ఈస్ట్‌కోస్ట్ రైలులో తీసుకువస్తోంది. అనుమానం వచ్చిన బాలిక తల్లిదండ్రులు వెంటనే పశ్చిమబెంగాల్‌లోని కుమార్ గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 1న ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేసుకుని వారు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఈస్ట్‌కోస్ట్ రైలులో వస్తున్న బాలికను రైల్వే పోలీసులు పట్టుకున్నారు. అనంతరం చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 నెంబర్‌కు సమాచారం అందించడంతో బాలల సంక్షేమ సమితి ముందు హాజరుపరిచి శిశు రక్షణ కేంద్రంలో ఆశ్రయం కల్పించారు. ఈ విషయాన్ని పశ్చిమబెంగాల్‌లోని కుమార్‌గంజ్ పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో గురువారం పశ్చిమబెంగాల్ పోలీసులకు బాలికను అప్పగించినట్లు బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ బండారు జయశ్రీ తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు రోహిత, శివరాజ్, ఇస్తారి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ దశరథ, రైల్వే పోలీస్ కానిస్టేబుల్ అలివేలు ఉన్నారు. అయితే బాలికను తీసుకొస్తున్న యువతి పరారీలో ఉన్నట్లు వారు తెలిపారు.

పట్టపగలు చోరీకి యత్నం

డిండి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని జర్నలిస్టు కాలనీలో గురువారం పట్టపగలు దొంగలు చోరీకి యత్నించారు. ఎస్‌ఐ రాజు తెలిపిన వివరాలు ప్రకారం జర్నలిస్టు కాలనీలో నివాసముంటున్న సత్యనారాయణ, కుటుంబ సభ్యులు ఈ నెల 5న ఉదయం 8 గంటల సమయంలో ఇంటికి తాళంవేసి వేరే గ్రామానికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో నగదు, బంగారం దొరకకపోవడంతో వెనుదిరిగి వెళ్లాడు. ఇంటికి అమర్చిన సీసీ కెమెరాలు పరిశీలించగా చోరీకి పాల్పడిన వ్యక్తి పాతనేరస్తుడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇతడిపై 100 కేసులకుపైగా ఉన్నట్లు తెలిపారు. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా ఉండడంతో దొంగకోసం అతడి కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్ చోరీ

తుర్కపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్ చోరీకి గురైంది. వ్యవసాయ బావులకు ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని ఆయిల్, కాపర్ వైర్‌ను దొంగిలించినట్లు ట్రాన్స్‌కో ఏఈ బిక్షపతిగౌడ్ తెలిపారు. కొన్నిరోజులుగా గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి చోరీలకు పాల్పడుతున్నారని, ఈ సీజన్‌లో ఇప్పటికే ఐదు ట్రాన్స్‌ఫార్మర్లలో చోరీ జరిగిందన్నారు. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ రూ.30వేలు చొప్పున ట్రాన్స్‌కోకు నష్టం వాటిల్లినట్లు ఏఈ తెలిపారు.

చిట్యాలలో రెండిళ్లలోనూ..

చిట్యాల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా జిల్లా చిట్యాలలో గురువారం రెండిళ్లలో చోరీ జరిగింది. చిట్యాలకు చెందిన మిర్యాల యశోద, గోపాల్ దంపతులు తాళం వేసి ఊరెళ్లారు. దీంతో ఇంట్లో చొరబడిన దొంగలు రూ.40వేల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. వారు సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాక చోరీ జరిగినట్లు గుర్తించారు. అదేవిధంగా గురిజ ధనమ్మ స్థానికంగా ఓ ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తోంది. ఆమె స్కూల్‌కు వెళ్లిన సమయంలో ఇంట్లోని గ్రాము బంగారం తీసుకెళ్లినట్లు తెలిసింది. ఆయా చోరీలపై తమకు ఫిర్యాదులు అందలేదని పోలీసులు తెలిపారు.

జాన్‌పహాడ్ మేజర్‌పై పవర్‌ప్లాంటులో

నేరేడుచర్ల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం వైకుంఠాపురం గ్రామశివారులోని జాన్‌పహాడ్ మేజర్‌పై నిర్మించిన పవర్‌ప్లాంటులో చోరీ జరిగింది. సుమారు రూ.70 వేల విలువైన వస్తువులు చోరీకి గురైనట్లు పవర్ ప్లాంట్ ఇన్‌చార్జి గుండ్ల వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కొంతకాలం సమస్యల కారణంగా ప్లాంట్ పనిచేయడంలేదని, అప్పుడప్పుడు నడిపి చూస్తున్నారు. బుధవారం సాయంత్రం వెళ్లగా పవర్‌ప్లాంట్ ఇన్వర్టర్ బ్యాటరీలు, మరికొన్ని బ్యాటరీలు చోరీకి గురైనట్లు గమనించినట్లు ప్లాంట్ ఇన్‌చార్జి తెలిపారు. వాటి విలువ రూ.70వేలు ఉంటుందన్నారు. వెంటనే ప్లాంట్ డైరక్టర్‌కు వీడియోకాల్‌ద్వారా సమాచారం తెలిపానన్నారు. ఆయన ఆదేశాల మేరకు తాను పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు తెలిపారు.

మహిళ హత్య కేసులో జీవితఖైదు

కనగల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : మహిళ హత్య కేసులో నిందితుడికి గురువారం నల్లగొండ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు జీవిత ఖైదు విధించింది ఇందుకు సంబంధించి జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 2014 మే 26న కనగల్ మండలం పర్వతగిరి గ్రామశివారులోని ఓ కల్లు గుడిసెలో మహిళ హత్యకు గురైంది. చివ్వెంల మండల వస్త్రాంతండాకు చెందిన భూక్యా విజయను కర్నూల్ జిల్లాకు చెందిన ఆమె ప్రియుడు ముజావార్ నూర్ మహ్మద్ బండరాయితో ఆమె తలపై కొట్టి చంపాడు. ఎవరూ గుర్తుపట్టకుండా మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకుని కోర్టుకు హాజరు పరిచారు. కేసులో విచారణ జరిపిన ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి రోజారమణి నిందితుడికి జీవిత ఖైదును విధించినట్లు ఎస్పీ తెలిపారు. కేసులో కోర్టుకు సరైన ఆధారాలు సమర్పించి నిందితుడికి శిక్షపడేలా చేసిన అప్పటి విచారణ అధికారి డీఎస్పీ రాములునాయక్, సీఐ సుబ్బిరాంరెడ్డి, పీపీ అఖిల, ప్రస్తుత సీఐ వెంకటయ్య, ఎస్‌ఐ విష్ణుమూర్తి, కోర్టు కానిస్టేబుల్ నగేష్, లైజనింగ్ అధికారి నరేందర్, మల్లికార్జున్‌ను ఎస్పీ అభినందించారు.

అడవి దున్న సంచారం


వలిగొండ మండలంలో పొలాల వద్ద అడవి దున్న

వలిగొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలో అడవి దున్న సంచరిస్తూ హల్‌చల్ చేస్తోంది. ఆత్మకూరు(ఎం) మండలం పలెర్ల పరిసరాల ప్రాంతం నుంచి చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు, పెద్దకొండూరు మీదుగా వలిగొండ మండలం సంగెం పరిధిలోకి గురువారం చేరుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ దున్నను చూసి సమీప రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ అధికారులు అడవిదున్నను పట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నా చిక్కకుండా తప్పించుకుంటున్నట్లు సమాచారం.


త్రిపీఠక సద్ధమ్మ సజ్జయనకు బుద్ధవనం ముస్తాబు



నాగార్జునసాగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌లోని అంతర్జాతీయ లైప్ ఆఫ్ బుద్ధ దమ్మ ఫౌండేషన్, మహాబోధి సొసైటీ సంయుక్తంగా తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో శుక్రవారం నిర్వహించనున్న త్రిపీఠక సద్ధమ్మ సజ్జయన పఠనోత్సవానికి సాగర్ హిల్‌కాలనీలో బుద్ధవనం ముస్తాబైంది. పర్యాటక శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుద్ధవనంలో స్థూపాలను రంగు రంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి బౌద్ధులు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేడు ఉచిత ప్రవేశం

సాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనంలోకి శుక్రవారం అందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో పెద్దలకు రూ.100, పిల్లలకు రూ.50 లు ప్రవేశ టికెట్ ధర ఉండేది. బుద్ధవనంలో త్రిపీఠక పఠనోత్సవం సందర్భంగా సందర్శకులందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు బుద్ధవనం అధికారులు తెలిపారు. పఠనోత్సవానికి బౌద్ధ మతస్థులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.


పూలతో అలంకరించిన బుద్ధవనంలోని అంతర్భాగం

ధ్రువపత్రాలు చింపిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

● వృద్ధ దంపతుల నిరసన


చింపిన ధ్రువప్రతులతో వృద్ధ దంపతుల నిరసన

మిర్యాలగూడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : నివాస యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు చింపిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయం ఎదుట వృద్ధదంపతులు గురువారం నిరసన తెలిపారు. దంపతులు పానుగోతు హూన్సెన్, బుజ్జీ కార్యదర్శి చింపిన ధ్రువీకరణ పత్రం ముక్కలు పట్టుకుని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం తుంగపాడు లావుడితండా పంచాయతీలోని పట్టా భూమిలో ఇల్లు నిర్మించుకున్నారు. కాగా గత ప్రభుత్వరికార్డుల కంప్యూటరీకరణలో భాగంగా ఆ స్థలం పొరపాటున స్థలంగా నమోదైంది. ఈ విషయమై గత పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోగా 363 చదరపు గజాల స్థలంలో 22ఏళ్లుగా ఆ ఇంటిలో ఉంటున్నట్లు నిర్ధారిస్తూ 2021 మార్చిలో ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారు. అయితే ఆ పత్రాల్లో హద్దులు పేర్కొనపోవడాన్ని గుర్తించలేదని వృద్ధ దంపతులు తెలిపారు. అయితే హద్దులతో కూడిన ధ్రువీకరణ పత్రం కోసం గత సెప్టెంబరులో కార్యదర్శి వాణికి దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఆమె కాలయాపన చేస్తుండటంతో జనవరి 28న కలిసి నిలదీయగా, దురుసుగా ప్రవర్తిస్తూ గతంలో మంజూరు చేసిన ఇంటి యాజమాన్య ధ్రువీకరణ పత్రాన్ని ముక్కలుగా చించివేసిందన్నారు. ఈ విషయమై ఈ నెల 3న రూరల్ పోలీస్‌స్టేషన్‌లో, ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ విషయమై కార్యదర్శి వాణిని ఫోన్‌లో సంప్రదించేందుకు ఆంధ్రజ్యోతి ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఎంపీడీవో శర్మను వివరణ కోరగా తాను పనులపై బయటకు వెళ్లానని, ఫిర్యాదు తనకు అందలేదన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటానని చెప్పారు.

లాడ్జీలలో పోలీసుల తనిఖీలు

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని లాడ్జీలలో పోలీసులు గురువారం తనిఖీలు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. రికార్డుల ఆధారంగా గదులను తనిఖీ చేశారు. ఆధార్ తదితర గుర్తింపుకార్డులు ఉంటేనే గదులను కేటాయించాలని లాడ్జీ నిర్వాహకులకు సూచించారు. గదుల్లో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ ఇన్‌స్పెక్టర్ కే సురేష్‌కుమార్, ఎస్‌ఐలు లక్ష్మీనారాయణ, కుమారస్వామి తనిఖీల్లో పాల్గొన్నారు.


తనిఖీలు చేస్తున్న పోలీసులు

దైవదర్శనానికి వెళుతూ అనంతలోకాలకు


చికిత్స పొందుతున్న మహేష్

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : దైవదర్శనానికి విజయవాడకు వెళ్తూ బైక్ అదుపు తప్పి కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని జాతీయ రహదారిపై జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ కే మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం రాయ్‌చూర్ తాలూకాలోని యర్‌గేరా గ్రామానికి చెందిన హోనప్ప రాజు(22) తన స్నేహితుడు మల్లేష్‌నాయక్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునేందుకు ఈ నెల 5న స్వగ్రామం నుంచి బైక్‌పై బయలుదేరాడు. మార్గమధ్యలో చిట్యాల మండలం వేలిమనేడు సమీపంలో గురువారం తెల్లవారుజాము 4గంటలకు బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన గల రెయిలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ కిందపడిపోయారు. రాజు అక్కడికక్కడే మృతి చెందగా, మల్లేష్‌నాయక్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం రాయ్‌చూర్‌కు తరలించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాజు తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసుమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

మహిళకు గాయాలు

చిట్యాలలో జాతీయరహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు గాయాలయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట గ్రామానికి చెందిన నర్మద స్కూటీపై చిట్యాలకు వచ్చి వెళ్తుంది. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డు దాటుతుండగా విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్ వాహనం రావడం ఆలస్యం కావడంతో జాతీయ రహదారిపై సుమారు అరగంట సేపు రాకపోకలు నిలిచాయి. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

లారీ బోల్తా... తప్పిన ప్రమాదం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామం వద్ద సిమెంట్ లారీ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. గురువారం సాయంత్రం సిమెంట్ లోడ్‌తో రామాపురం నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ నల్లబండగూడెం వద్ద సడన్ బ్రేక్ వేయడంతో బోల్తాపడింది. దీంతో సిమెంట్ కట్టలు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో కొద్దిసేపు హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ నిలిచింది. రోడ్డుకు అడ్డంగా పడిన సిమెంట్ బస్తాలను తొలగించి పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

వ్యక్తిగత సమస్యలతో యువకుడి ఆత్మహత్య


పవన్ (ఫైల్ ఫొటో)

గుర్రంపోడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలో వ్యక్తిగత సమస్యలతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన బైరి పవన్(18) డీజే సౌండ్ సిస్టమ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా తెల్లవారుజామున రెండు గంటల సమయంలో గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించేలోపే అప్పటికే మృతి చెందాడు. తండ్రి బైరి బసవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మద్యం మత్తులో క్రిమిసంహారక మందు తాగి..


అశోక్‌రెడ్డి (ఫైల్)

మోత్కూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం రాగిబావి గ్రామానికి చెందిన రైతు పెసర అశోక్‌రెడ్డి(54) బుధవారం రాత్రి క్రిమిసంహారక మందు తాగి మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం అశోక్‌రెడ్డి కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. బుధవారం రాత్రి వ్యవసాయ బావి వద్ద నుంచి వచ్చాక మద్యం తాగాడు. తాగిన మైకంలో అశోక్‌రెడ్డి ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందు తాగాడు. గమనించిన భార్య అనిత వెంటనే ఆయన్ను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 10 గంటలకు మృతి చెందాడు. కుమారుడు కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు. అశోక్‌రెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

● చౌటుప్పల్‌లోనూ..

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : మద్యానికి బానిసైన ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ ఎస్‌ఐ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తంగెడపల్లి గ్రామానికి చెందిన ఊదరి వెంకటేశం(36) సెంట్రింగ్ పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసైన వెంకటేష్ పనికి వెళ్లకుండా భార్యతో నిత్యం గొడవపడేవాడు. భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో విపరీతంగా మద్యం తాగి ఇంటిలో ఉరేసుకున్నాడు. మృతదేహం కుళ్లి దుర్వాసన వస్తుండటంతో పక్కింటికి చెందిన ఊదరి బాబు వెళ్లి చూడటంతో ఆత్మహత్య ఘటన వెలుగుచూసింది. నాలుగు రోజుల క్రితమే ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పోలీసులు భావిస్తున్నారు.

క్వారీలో పడి మధ్యప్రదేశ్ వ్యక్తి మృతి

బొమ్మలరామారం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : స్టోన్‌క్రషర్ పనులు చేస్తుండగా క్వారీలో పడి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో జరిగింది. ఎస్‌ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రామలింగంపల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్ 146, 2008లోని స్టార్ రాక్ సాండ్‌ను కొద్దిరోజుల క్రితమే మంజునాథ సింగ్ ప్రతాప్‌సింగ్ లీజుకు తీసుకొని రాత్రి పూట తవ్వకాలు జరిపిస్తున్నాడు. అందులో భాగంగా బుధవారం తెల్లవారుజామున మైనింగ్ డ్రిల్లింగ్ కోసం వెళ్లిన ఐదుగురిలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అడింగిల్ జిల్లా పాడికల్ తాలుకా వారాశి గ్రామానికి చెందిన సాయిబు సింగ్(23) ప్రమాదవశాత్తు 110 ఫీట్ల ఎత్తు నుంచి క్వారీలోకి జారి పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి మైనింగ్ తవ్వకాలకు డ్రిల్లింగ్ వేయడానికి ఐదుగురు వచ్చారని వారికి ఎలాంటి అనుభవం లేకుండా డ్రిల్లింగ్ చేయించారని, పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ముగ్గురి నామినేషన్

నామినేషన్ కౌంటర్ 4వ రోజు

తేదీ	దాఖలైన నామినేషన్లు
3న	1
4న	0
5న	2
6న	3
మొత్తం	6

నల్లగొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా గురువారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. 'ప్రజావాణి' పార్టీ తరఫున లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థులుగా అర్వ స్వాతి, చాలిక చంద్రశేఖర్ చెరో సెట్ నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

హాలియా, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండలో గత నెల జనవరి 27వ తేదీన జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ సీనియర్ పోటీల్లో హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆర్. దత్తు, బి. అరవింద్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 7,8,9,10వ తేదీల్లో వరంగల్ జిల్లా బొల్లికుంటలో జరిగే పోటీల్లో విద్యార్థులు పాల్గొనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు తెలిపారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ ఎండీ కరీం, పీడీ ఆవుల చంద్రశేఖర్‌యాదవ్ అభినందించారు.

కబడ్డీ పోటీలకు ఎంపిక

దేవరకొండ: అఖిల భారత ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈ నెల 10న జరిగే అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీలకు దేవరకొండ నుంచి విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఏకల్ అభియాన్ నల్లగొండ జిల్లా సమితి అధ్యక్షుడు వనం జగదీశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లా అంచల్ సమితి ఏకల్ ఆధ్వర్యంలో 11 మంది విద్యార్థులను ఎంపిక చేసి కబడ్డీ పోటీలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు.

9న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

పెద్దవూర, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంలో 9, 11 తరగతుల్లో ఖాళీలను భర్తీ చేయడానికి ఈ నెల 8న వేర్వేరు పరీక్షా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్. నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశానికి 652మంది బాలురు, 424మంది బాలికలు మొత్తం 1074మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, నల్లగొండ జిల్లాలో నాలుగు పరీక్షాకేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. 11వ తరగతి ప్రవేశానికి 1,265మంది బాలురు, 1,337మంది బాలికలు మొత్తం 2,602మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా సూర్యాపేట జిల్లాలోని 11పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్లను తీసుకొని నిర్దిష్ట సమయంలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

యాసంగి సీజన్‌కు సిద్ధంగా ఉండాలి

భువనగిరి (కలెక్టరేట్), ఫిబ్ర వరి 6(ఆంధ్రజ్యోతి): వచ్చే యాసంగి సీజన్‌కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని రాష్ట్రపౌర సరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. యాసంగి సీజన్ కార్యాచరణ ప్రణాళికపై హైదరాబాద్ నుంచి గురువారం జిల్లా కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. 2023-24 యాసంగి సీజన్, 2024-25ఖరీఫ్ సీజన్ల సీఎంఆర్, ఎఫ్‌సీఐ క్లయిమ్స్‌పై దృష్టిసారించి 2024-25 యాసంగి సీజన్‌కు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. రైస్ మిల్లులు, గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో యాదాద్రిభువనగిరి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ జీ. వీరారెడ్డి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జగదీష్ కుమార్, డీసీఎస్‌వో, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలి

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): పాఠ్యాంశాలతో పాటు సాహిత్య రంగంలో రాణించేలా చేస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఉపాధ్యాయురాలు డాక్టర్ ఉప్పల పద్మ సంపాదకత్వంలో పాఠశాల విద్యార్థులు రచించిన 'మంత్రదండం' కథన సంపుటిని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే గురువారం ఆవిష్కరించారు. విద్యార్థి స్థాయి నుంచే వారిలో మేధస్సును గుర్తించాలని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా సృజనాత్మకమైన ఆలోచనలు విద్యార్థుల్లో పెంపొందించే దిశగా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకులు డాక్టర్ సాదం ఐలయ్య, ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ పఠాన్ ఎఫ్‌ఖాన్, సురేందర్, మధు, నాగరాజు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

● పోలీసులకు రెడ్డి సామాజిక వర్గం నేతల ఫిర్యాదు

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రెడ్డి సామాజికవర్గంపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (ఆలియాస్ చింతపండు నవీన్)పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘం నాయకులు యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఈమేరకు చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డికి ఫిర్యాదును అందజేశారు. ఇటీవల వరంగల్‌లో జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడాడని తెలిపారు. మల్లన్న వ్యాఖ్యలు సమాజంలో మనస్పర్థలు వచ్చి అశాంతిని రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికే రెడ్డి వర్గంపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు. మల్లన్నపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఆయన్ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు కందాళ జంగారెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, బీ.మహేష్‌రెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి పాతగుట్ట బ్రహ్మోత్సవాలు

● 9న ఎదుర్కోళ్లు ● 10న కల్యాణోత్సవం ● 11న దివ్యవిమాన రథోత్సవం ● విద్యుత్ దీపాలతో ఆలయం ముస్తాబు ● ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ సిబ్బంది


పాతగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి అనుబంధ పాతగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. నేటి(శుక్రవారం) నుంచి 13వ తేదీ వరకు పాతగుట్ట ఆలయంలో స్వామివారి తిరుకల్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలు పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు. ఆలయ గోపురాలకు రంగులు, సున్నాలు వేసి మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని వివిధ రకాల పూలు, ఆలయ ముఖద్వారం మామిడి, అరటి తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. ఈ నెల 3న ఆలయ ప్రాశస్త్యం కోసం నాలుగు రోజుల పాటు చేపట్టిన అధ్యయనోత్సవాలు ఆగమ శాస్త్రరీతిలో వైభవంగా ముగిశాయి. నేటినుంచి స్వామివారి వార్షిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు స్వస్తివాచనంతో వేద పండితులు, రుత్వి కులు, పారాయణీకులు శ్రీకారం చుట్టనున్నారు. ప్రధానాలయం పునర్నిర్మాణం పనులతో స్వామివారు బాలాలయంలో భక్తులకు దర్శనాలు ఇస్తున్నందున పాతగుట్టలో స్వయంభూ లక్ష్మీనరసింహుల తిరుకల్యాణోత్సవాలకు ప్రాముఖ్యం ఏర్పడింది. పాతగుట్టలో ఏడు రోజుల పాటు నిర్విరామంగా జరిగే బ్రహ్మోత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తారు.

పాతగుట్టలో అధ్యయనోత్సవాలు పరిసమాప్తి

పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు కొనసాగిన అధ్యయనోత్సవాలు గురువారం భగవత్ రామానుజాచార్యుల అవతరణ ఘట్టాలతో పరిసమాప్తమయ్యాయి. తొలత లక్ష్మీనారసింహుడిని పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వజ్రవైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించి తిరువీధుల్లో మంగళవాయిద్యాలు.. వేద మంత్ర పఠనాల నడుమ ఊరేగింపు నిర్వహించగా అలంకార విశిష్టతను ఆచార్యులు భక్తులకు వివరించారు. ఆళ్వారాచార్యులు, ఉత్సవమూర్తులకు పంచ సూక్త పారాయణాలతో స్నపన తిరుమంజనాలు జరిపారు. అనంతరం భగవద్రామానుజుల ఆవిర్భావ ఘట్టాలు.. పురప్పాట్టు సేవ, రామానుజ చార్యుల తిరుమంజనం, ఇరామానుజ నూత్తందాది శాత్తుముర్రై ప్రబంధ పఠనంతో నాలుగు రోజులుగా వైభవంగా శ్రీవైష్ణవ పాంచ రాత్రాగమ శాస్త్రరీతిలో కొనసాగిన అధ్యయనోత్సవాలు పరిసమాప్తి అయి నట్లు దేవస్థాన ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహచార్యులు, కాండూరి వెంకటాచార్యులు తెలిపారు. వేడుకల్లో ఈవో ఏ. భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధవచార్యులు, భట్టర్ సురేంద్రచార్యులు, పర్యవేక్షకుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టాలు



ఈ నెల 9న స్వామివారి సింహవాహనసేవ, రాత్రి అశ్వవాహన సేవలో ఎదుర్కోళ్లోత్సవం, 10వ తేదీ ఉదయం హనుమంత సేవ, రాత్రి గజవాహన సేవలో తిరుకల్యాణోత్సవం, 11న ఉదయం గరుడ వాహనసేవ, రాత్రి రథాంగ హోమం, దివ్య విమాన రథత్సవం, లక్ష్మీదేవీ సమేతంగా స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. 12న చక్రతీర్థం, మహా పూర్ణాహుతి, 13న అష్టోత్తర శతఘటాభిషేకంతో ఉత్సవాలు ముగుస్తాయి.

శాస్త్రోక్తంగా నిత్య పూజలు

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దివ్యక్షేత్రంలో గురువారం నిత్య కైంకర్యాలు పాంచారాత్రగమశాస్త్ర రీతిలో వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో అధిష్ఠింపజేసి, విశ్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు, ఆశీర్వచనం అందజేశారు. ముందుగా సుదర్శన శతక పఠనంతో హోమం పూజలు నిర్వహించారు. ప్రభాతవేళ గర్భాలయంలో స్వామిఅమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చక స్వాములు నిజాభిషేకం, నిత్యార్చనలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో జరిగాయి. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.30,04,754ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

శేషవాహన సేవలో పార్వతీ పరమేశ్వరులు


శేషవాహన సేవతో ఊరేగుతున్న పార్వతీ పరమేశ్వర ఉత్సవమూర్తులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున పార్వతీ పరమేశ్వరులు శేష వాహన సేవతో ఇక్షుగిరులపై ఊరేగారు. ప్రత్యేకంగా అలంకరించిన శేషవాహనంపై కల్యాణ శోభతో మెరిసిపోతున్న నవదంపతులు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను ఆసీనులను గావించారు. ఓం నమఃశివాయ అంటూ భక్తులు శివన్నామస్మరణలు, సన్నాయి వాయిద్యాలు చేస్తుండగా ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ సహార్చకులు శ్రీకాంత్ శర్మ, సురేశ్‌శర్మల మంత్రోచ్ఛారలతో శేషవాహన సేవతో పార్వతీ పరమేశ్వరులు కొండపై ఊరేగారు. అనంతరం ఆలయంలో గవ్యాంత పూజలు, సూర్య నమస్కారాలు, దీక్షా హోమాలు, రుద్రహోమం, బలిహారణ, సదస్యం వేదస్వస్తి, సరస్వతీ పూజ, రుద్రాభిషేకం, అంజనేయునికి లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. ఈ ఉత్సవంలో దేవస్థాన ఈవో సిరికొండ నవీన్‌కుమార్, సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, నర్సిరెడ్డి, వెంకటయ్య, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో ఇనుప యుగపు ఆనవాళ్లు


నిలువు రాయిని పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి

మఠంపల్లి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని ఇనుప యుగపు ఆనవాళ్లను పురావస్తు పరిశోధకులు గుర్తించారు. కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు అహోబిలం కరుణాకర్, నసీరుద్దీన్, చంటి ఇచ్చిన సమాచారం మేరకు గురువారం పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వాటిని పరిశీలించారు. మఠంపల్లి పాత శివాలయంలో దారిలో ఉన్న 12 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పు, 6 అంగుళాల మందం ఉన్న నిలువు రాయిని(స్మారకశిల) పరిశీలించారు. ఈ రాయి క్రీ.పూ పూర్వం 1000 ఏళ్లనాటి ఇనుప యుగపు స్థావరమని తెలిపారు. ఆయన వెంట హుజూర్‌నగర్ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు, న్యాయవాది సాముల రాంరెడ్డి ఉన్నారు.

పునరావాసం కల్పించకుంటే పనులు సాగనివ్వం


పనులు అడ్డుకుని ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

మర్రిగూడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పునరావాసం, అర్హులైన వారికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వకుంటే పనులు అడ్డుకుంటామని నిర్వాసితులు స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ చర్లగూడ రిజర్వాయర్ కట్ట పనులను గురువారం అడ్డుకున్నారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడ రిజర్వాయర్‌లో ముంపునకు గురైన నర్సిరెడ్డిగూడెం బాధిత నిర్వాసితులను పునరావాసం కోసం అధికారులు 289మందిని అర్హులుగా గుర్తించారని అందులో 157మందికి మాత్రమే పునరావాసం సంబంధించిన పట్టా ధ్రువపత్రాలను అందజేసి 32మందికి ఇప్పటి వరకు పునరావాసంకు సంబంధించిన పట్టా పత్రాలు అందజేయాలని నర్సిరెడ్డిగూడెం ముంపు గ్రామ బాధితులు ముద్దం వెంకటమ్మ, మనోహర, చంద్రకళ, యాదమ్మ పలువురు ఆరోపించారు. పునరావాసం పూర్తి కాకముందే తమను గ్రామాలను ఖాళీ చేయాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల నుంచి విద్యుత్ సరఫరా, సెల్‌ఫోన్ నెట్‌వర్క్ సిగ్నల్‌ను పూర్తిగా బంద్ చేశారని ఆరోపించారు. పలుసార్లు ఇరిగేషన్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. గురువారం మధ్యాహ్నం 2గంటల నుంచి 3.30గంటల వరకు సుమారు గంటన్నర వరకు పనులు జరగకుండా వాహనాలను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఎవరికీ అన్యాయం జరగదని, అర్హులందరికీ న్యాయం చేస్తామని బాధితులకు నచ్చజెప్పారు. హామీ ఇచ్చే వరకూ వెళ్లేదిలేదని బాధితులు భైఠాయించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి నెలరోజుల్లో పునరావాసం కల్పిస్తామని అధికారులు చెప్పడంతో పనులు కొనసాగించారు. ఈ విషయంపై ఈఈ రాములునాయక్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా గ్రామాలు ఖాళీ చేయాలని ఎవరితోనూ చెప్పలేదని, విద్యుత్, నెట్‌వర్క్ సిగ్నల్స్ నిలిపి వేయలేదన్నారు. పనులుచేసే వద్ద టిప్పర్ వాహనం ఢీకొనడంతో రెండు రోజులు విద్యుత్ నిలిచిపోయిందని గ్రామానికి తిరిగి విద్యుత్ సరఫరా అవుతుందన్నారు.

'స్థానిక' ఎన్నికలు ఒకేసారి!

(5వ పేజీ తరువాయి)

సన్నాహాలు చేస్తున్నట్లు సమచారం. జిల్లాలో గతంలో 420 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. 2018లో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కేటగిరీల వారీగా.. అన్ రిజర్వుడు(జనరల్) 96గ్రామపంచాయతీలు, అన్ రిజర్వుడు(మహిళలు) 94, ఎస్టీ జనరల్ 24, ఎస్టీ మహిళలు 33, ఎస్సీ మహిళలు 33, ఎస్సీ జనరల్ 33, బీసీ జనరల్ 59, బీసీ మహిళలు 58 ఉన్నాయి. ఈసారి ప్రభుత్వం ఎనిమిది నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. మొత్తం 428 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి నిర్వహించే ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయింపు ఎలా ఉంటుందోనని స్థానిక నేతల్లో ఉత్కంఠ నెలకొంది.

పల్లెల్లో రాజకీయ సందడి

గ్రామపంచాయతీలతోపాటు మండల, జడ్పీలకు ఎన్నికలు ఒకేసారి రానుండటంతో పల్లెల్లో రాజకీయ సందడి మొదలైంది. ఈసారి ఎలాగైనా స్థానిక సంస్థల్లో పట్టు సాధించాలని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. మెజార్టీ స్థానాలే లక్ష్యంగా పార్టీలు ముందుకు సాగుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పలు పార్టీ కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ కుల గణనతోపాటు అమలు చేసిన హామీలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎన్నికల్లో ప్రజల ముందుకు తీసుకెళ్తామని ప్రకటించింది. బీజేపీ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న పథకాలను ప్రచార అస్త్రాలుగా మార్చుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ మేరకు అన్ని మండలాల్లోనూ సమావేశాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. అయితే సాధారణంగా అన్నీ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అధికార పార్టీ హవా కొనసాగుతుంది. ఈసారి కూడా రాజకీయాల్లో అదే సంప్రదాయం కొనసాగుతుందా? లేక ప్రతిపక్షం బలంగా ఉండనుందా? అన్నది వేచిచూడాల్సిందే.

పౌల్ట్రీ అప్రమత్తం

(5వ పేజీ తరువాయి)

సమాచారం. ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రత 35 డిగ్రీల వరకు నమోదవుతోంది. ఇది కోళ్లకు ఇబ్బందిగా మారినట్టు అధికారులు భావిస్తున్నారు. ప్రధానంగా ఫిబ్రవరి మొదటి వారంలో ఎండల తీవ్రత పెరగడంతో కోళ్ల ఫామ్‌లో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వైద్యుల బృందాలు ప్రతీ కోళ్ల ఫామ్‌ను తనిఖీచేసి అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. దీంతో మూడు జిల్లాల అధికారులు ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని రైతులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కల్పించేందుకు కోళ్లఫామ్ షెడ్‌లపై గడ్డిలాంటివి పరిచి నీళ్లు చల్లాలని వైద్యులు సూచిస్తున్నారు. షెడ్ చుట్టూ వాతావరణం చల్లబడేలా నీళ్లు చల్లాలని పేర్కొంటున్నారు. కొన్నే క్రితం బర్డ్‌ఫ్లూ కారణంగా లక్షలాది కోళ్లు మృతిచెందాయి. తాజాగా, ఇతర జిల్లాల్లో కోళ్లు చనిపోతుండటంతో కారణాలపై డాక్టర్లు పరిశోధనలు చేస్తున్నారు. అంతుచిక్కని వ్యాధిగా ఉన్నా, ఎండలే కారణమని వైద్యులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

మరో 15రోజులు గడిస్తేనే

కోళ్ల మృత్యువాతతో రాష్ట్ర స్థాయిలో అధికారులు కోళ్ల ఫామ్ యజమానులతో, సీనియర్ వైద్యులతో సమావేశమయ్యారు. వాతావరణంలో మార్పులు కారణంగా కోళ్లు చనిపోతున్నాయని, మరో 15 రోజుల్లో ఈ విషయం సర్దుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో పెద్ద సంఖ్యలో హేచరీలు, కోళ్లఫామ్‌లు ఉన్నాయి. ఆ తరువాత స్థానం నల్లగొండ జిల్లాది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 80లక్షల కోళ్ల పెంపకం జరుగుతోంది. అంతుచిక్కని వ్యాధి వస్తే కోళ్లఫామ్ యజమానులు భారీగా నష్టపోయి ఆర్థిక భారం ఎదుర్కొనే అవకాశం ఉంది. కేవలం ఎండలే కారణమే అని పేర్కొంటే రానున్న రోజుల్లో కోళ్ల మృతి పెద్ద సంఖ్యలో జరిగే అవకాశం ఉంది. కోళ్ల మృత్యువాతకు కారణాలపై ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.

మహా స్నానం.. పాపహరణం

మహాకుంభమేళా.. ప్రపంచంలోనే అతిపెద్ద జాతర. గంగా, యమున, సరస్వతీ నదుల త్రివేణి సంగమంలో కోట్లాదిమంది భక్తుల మధ్య పుణ్య స్నానం ఆచరించడం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి. ఆరేళ్లకోసారి అర్ధ కుంభమేళా, 12 ఏళ్లకోసారి పూర్ణ కుంభమేళా వస్తుంది. 144 ఏళ్లకోసారి మాత్రమే మహాకుంభమేళా నిర్వహిస్తుంటారు. అందుకే ఈ కుంభమేళాకు వెళ్లాలని ప్రతి హిందువు కోరుకుంటాడు. సుదూర తీరాన ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ఈ మహోత్సవానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి భక్తులు వెళ్లారు. అక్కడ నుంచి అయోధ్య, కాశీ పుణ్య క్షేత్రాలను దర్శించుకుని వస్తున్నారు. మహా కుంభమేళాకు వెళ్లి వచ్చిన వారి అనుభూతులు వారి మాటల్లోనే..

● ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ టౌన్

పుణ్య స్నానాలు ఆచరిస్తే పాపాలు తొలగిపోతాయి


ఉత్తరప్రదేశ్‌లోని మహా కుంభమేళాలో చౌటుప్పల్ పట్టణానికి చెందిన భక్తులు

చౌటుప్పల్ టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మహా కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల పాపాలు తొలగిపోతాయన్నది ప్రగాఢ విశ్వాసమని చౌటుప్పల్‌లోని అయ్యప్పస్వామి దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి గురు స్వామి తెలిపారు. బొబ్బిళ్ల మురళి గురుస్వామి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తులు ఆరుట్ల శంకర్, అంతటి రామ్, అనుముల రాజశేఖర్, మహతి సత్యనా రాయణ గత నెల 28వ తేదీ ప్రారంభమైన మౌనీ అమ వాస్య సమయాన త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. 144 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మహా కుంభమేళలో పుణ్య స్నానాలు చేయడం పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యమని తెలిపారు.


ట్రాఫిక్‌లోనే నాలుగు రోజులు పట్టింది



మహా కుంభ మేళాకు నల్లగొండ మండలం చర్లపల్లి నుంచి బస్సు మాట్లాడుకుని 30మంది మహిళలం జనవరి 27న బస్సులో బయలుదేరాం. ట్రాఫిక్‌లోనే మూడు రోజులు పట్టింది. ఎనిమిది కిలోమీటర్ల నడిచి పుణ్యస్నానాలు ఆచరించాం. అయోధ్య బాలరాముడి ఆలయం, కాశీ, కుంభ మేళాకు వెళ్లాం. అయోధ్యలో రామాలయం దర్శనానికి ట్రాఫిక్‌లో రెండు రోజులు, కుంభమేళాకు మరో రెండు రోజులు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాం. ఈ నెల 4వ తేదీ రాత్రి తిరిగివచ్చాం. ఎటువంటి ఆటంకాలు లేకుండా యాత్రకు వెళ్లి రావడం సంతోషంగా ఉంది. త్రివేణి సంగమంలో జలాలు, మట్టిని తీసుకువచ్చా. యాత్రకు వెళ్లి రావడానికి రూ.27వేలు ఖర్చు అయింది.

● పిన్నపురెడ్డి పద్మ, మహిళా రైతు, చర్లపల్లి.


మహాకుంభ మేళాకు రావడం అదృష్టం



ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమ స్నానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. ఇంత మంది సాధువులను ఎన్నడూ చూడలేదు. ఏర్పాట్లు బాగా ఉన్నాయి. జీవితంలో ఒక్కసారే వచ్చే మహాకుంభమేళాకు ఖచ్చితంగా వెళ్లాలని భావించాం. ఏర్పాట్లు బాగున్నాయి. మా కుటుంబంతో వాహనంలో మార్గ మధ్యలోని అన్ని దైవక్షేత్రాలను దర్శించుకుంటూ వెళ్లాం. ఇలాంటి ఆధ్యాత్మిక పర్యటన జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేం.

● గంప నాగలింగయ్య, లీలావతి దంపతులు. నార్కట్‌పల్లి


ఏర్పాట్లు బాగున్నాయి



మహా కుంభమేళాలో ఏర్పాట్లు బాగున్నాయి. ఉచిత భోజనం వసతి, భద్రతా ఏర్పాట్ల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. లక్షలాదిగా వచ్చిన భక్తులకు వసతి బస ఏర్పాటు చేయడం గొప్ప విషయం. మౌని అమావాస్య ముందు రోజే అక్కడ నుంచి బయలుదేరాం. త్రివేణి సంగమంలో స్నానం చేసిన అనంతరం కాశీ, అయోధ్య పుణ్యక్షేత్రాలను దర్శించుకుని వచ్చాం. కుంభమేళాకు వెళ్లే అందరూ కలిసికట్టుగా ఉండాలి. రద్దీ ఎక్కువగా ఉండటంతో తప్పిపోతే కలుసుకోవడం చాలా కష్టం.

● పర్వతం కిషోర్, సూర్యాపేట.


స్థానికులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు



ప్రపంచ నలుమూలల నుంచి వస్తున్న భక్తులను స్థానికులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు. రహదారులన్నీ నిండిపోగా పంట పొలాలు, పిల్లకాల్వల నుంచి వెళ్తున్నప్పటికీ ఎవరినీ ఏమీ అనకపోగా ఇలా వెళ్లండి.. అలా వెళ్లండి అంటూ మర్యాదపూర్వకంగా దారి చూపారు. వేలాది హెక్టార్ల పంట భూములు రహదారులయ్యాయి. పారిశుద్ధ్యం కొంత ఇబ్బంది కలిగినప్పటికీ మిగతా యాత్రంతా చాలా బాగా జరిగింది. ట్రైన్‌లో వేళ్లే వారు నైనీలో దిగకుండా ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్) వద్ద దిగితే మంచిది.

● డాక్టర్ మందుల శ్రీనివాస్, మిర్యాలగూడ.


భక్తులందరూ అయోధ్య, కాశీ వెళ్తున్నారు



మహా కుంభమేళాకు వెళ్లే అదృష్టం కలగడం పూర్వ జన్మ సుకృతమే. త్రివేణి సంగమ స్నానం ఆచరించిన అనంతరం కాశీ, అయోధ్యకు బయలుదేరాం. అయోధ్యకు 50కిలోమీటర్ల దూరం నుంచే వాహనాలను మళ్లిస్తున్నారు. అక్కడ వాహనం పార్క్ చేసి యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లో వెళ్లాలి. అయితే రద్దీ అధికంగా ఉండ డంతో ఎక్కడ చూసినా భారీ క్యూ లైన్లు కనిపించాయి. మహా కుంభమేళాకు వెళ్లి క్షేమంగా ఇంటికి చేరుకున్నాం. .

● తల్లం ప్రసాద్, మిర్యాలగూడ.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ


బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం, (ఇన్‌సెట్‌లో) స్వామివారు

● వీటీ కాలనీ ఆలయంలో ప్రారంభమైన పూజలు
● సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన నిర్వాహకులు

నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని వీటీ కాలనీలోని శ్రీ దేవీ భూదేవీ సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 10 తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఆలయమంతా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. బ్రహ్మశ్రీ కృష్ణావధాని మంగళశాసనాలతో ఆలయ ప్రధాన అర్చకులు మహంకాళీ పవన్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకస్వాములు మూర్తి, భాస్వంతశర్మ, మురళిశర్మ, సాయిశర్మ గురువారం ఉదయం వేద మంత్రోచ్చారణ మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అంకురార్పణ చేశారు. తొలిరోజున ఉదయం నుంచి రాత్రి వరకు పండితులు ఆలయంలో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టి గణపతిపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశన, రక్షాబంధనం, గోపూజ, అఖండ స్థాపన, నాంది దేవతాహ్వానం, క్షేత్రపాలక అంజనేయస్వామికి, లక్ష్మీగణపతికి అభిషేకాలు, యాగశాల ప్రవేశం, అంకురారోపణ, నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలక, మూల మంత్ర జపం వంటి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 7న ఉదయం 6 నుంచి 8 గంటల వరకు జపహోమ అనుష్ఠానపారాణం, ఆవాహిత స్థాపిత దేవాత పూజలు, శ్రీ వేంకటేశ్వరస్వామికి సహస్ర ఘటాభిషేకం, సాయంత్రం శ్రీలక్ష్మీ కుంకుమార్చన, రాజరాజేశ్వరీ అమ్మవారికి అర్చనలు, హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 8వ తేదీన పంచముఖ ఆంజనేయ స్వామివారికి అభిషేకాలు, పంచాయతన చంద్రమౌళీశ్వస్వామికి అర్చనలు, 9న సరస్వతి సమారాధన, గాయత్రీకి అభిషేకాలు, సాయంత్ర గరుడ వాహనసేవ 10న శ్రీదేవి, భూదేవీ సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్యకల్యాణ మహోత్సవం, పూర్ణాహుతి, అన్నసంతర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కేవీఎన్ నర్సింహమూర్తి, మేడం ప్రభాకర్, నూకల జయపాల్‌రెడ్డి, రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, నాగులపల్లి శ్యాంసుందర్, పురుషోత్తం, గోపాల్, గోపాలకృష్ణమూర్తి, లింగారెడ్డి, గిరిజ, విజయ్, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

రేపటి నుంచి గోపలాయపల్లిలో...

● 12న తిరుకల్యాణం, 16న దోపోత్సవం

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాలు ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రతీ సంవత్సరం చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల ముగింపు దశలో ఈ ఆలయంలో ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీగా వస్తుంది. పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం 10 రోజుల పాటు నిర్వహించేందుకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీన మాఘశుద్ధ ఏకాదశి శనివారం రోజున విష్ణుసహస్ర నామ పారాయణం, ద్రావిడ ప్రబంధ పారాయణంలతో యాజ్ఞికులు ఉత్సవాలకు అంకురార్పణ గావించనున్నారు. 9న ద్రావిడ ప్రబంధ పారాయణం, 10న పరమపదోత్సవం, 11న ధ్వజారోహణం, గరుడ ముద్ద, చాత్మర అంకురార్పణ, దేవతాహ్వానం, 12న స్వామివారి తిరుకల్యాణోత్సవం, హోమం, బలిహరణ, 13న గరుడ సేవ, 14న హనుమంతసేవ, 15న గోపలాయపల్లి పురవీధుల్లో గ్రామోత్సవం, గుట్టపై రథోత్సవం, 16న చక్రతీర్థం, దోపోత్సవం, 17న శత కలశాభిషేకం, ధ్వజపట ఉద్వాసన, ఏకాంత, పవళింపు సేవలతో ఉత్సవాల పరిసమాప్తి జరగనుంది.


వారిజాల వేణుగోపాలస్వామి

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి : నర్సిరెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు కళాశాలలు, పాఠశాలల్లో గురువారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల కోసం కృషి చేశారని, దాని ఫలితంగా 10 వేలకు పైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు సాఫీగా జరిగాయని తెలిపారు. మరోసారి అవకాశం నన్ను గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించాయి.

రూ.10 వేల ఆర్థిక సాయం

నార్కట్‌పల్లి: మండలంలోని అక్కెనపల్లిలో మాజీ వార్డు సభ్యుడు మంద దశరథ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య ఆయన కుటుంబ సభ్యులకు గురువారం రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు గాయం శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, సత్యం, నవీన్ ఉన్నారు.

కాటమయ్య రక్షణ కిట్లను ఉపయోగించుకోవాలి


కొండాపురంలో గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ స్వాతి

చండూరురూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కాటమయ్య రక్షణ కిట్లను ప్రతి గీత కార్మికుడు ఉపయోగించుకోవాలని చండూరు ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న అన్నారు. మండల పరిధిలోని పుల్లెంల, కొండాపురం గ్రామాల్లో గురువారం కల్లు గీత కార్మికులకు సేఫ్టీ మోకుల ఉపయోగంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. సేఫ్టీ మోకులు ఉపయోగించడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, ఈ కాటమయ్య రక్షణ కిట్టు గీత కార్మికులకు ఒక వరమని తెలిపారు. ప్రభుత్వం కల్లు గీత వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికులకు ఈ సేఫ్టీ మోకులు ఇస్తారని తెలిపారు. శిక్షకులు వెంకన్న, వీరయ్య, సత్తయ్యల ఆధ్వర్యంలో 60 మంది గీత కార్మికులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామారావు, రాకేష్, ఎక్సైజ్ సిబ్బంది ఎండీ ఆసిఫ్‌అలీ, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ 'ఎ' నుంచి పంబాల, మన్నెలను తొలగించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

నకిరేకల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణలో భాగంగా ఏ గ్రూప్‌లో చేర్చబడిన పంబాల, మన్నె కులాలను వెంటనే తొలగించాలని బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకుడు పర్వతం ఆంజనేయులు డిమాండ్ చేశారు. నకిరేకల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడం సంతోషకరమన్నారు. ఎస్సీ వర్గీకరణ సాకారమయ్యేందుకు 30 ఏళ్లుగా పోరాడిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఎ గ్రూప్‌లో అత్యంత వెనకబడిన కులాలతో పాటు, అభివృద్ధి చెందిన మాల ఉపకులాలైన పంబాల, మన్నె కులాలను చేర్చడం దారుణమన్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు కడమంచి వెంకటయ్య, కళ్లెం నరసింహ, వానరాశి నారాయణ, వానరాశి మత్స్యగిరి, నాగేశ్వర్‌రావు, యాదయ్య, నగేష్, విజయ్, ఆంజనేయులు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

కట్టంగూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో నల్లగొండలోని జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులకు ఉచితంగా క్రీడా సామగ్రిని అందజేశారు. లయన్ రేపాల మదన్‌మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. 10వ తరగతి వార్షిక ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు తమ క్లబ్ తరపున రూ.5వేల నగదు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అంబటి అంజయ్య, లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, ఆమంచి రాజలింగం, చెరుకు రామకృష్ణ, అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మర్రి రాజరత్నంకు గౌరవ డాక్టరేట్

కట్టంగూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టినందుకు ఏబీఎఫ్ఎంఎస్ అనే స్వచ్ఛంద సంస్థ కట్టంగూరుకు చెందిన మర్రి రాజరత్నంకు గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా కందుకూరులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏబీఎఫ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు నాలుగు రాష్ట్రాల నుంచి సామాజిక కార్యక్రమాలు చేపట్టినందుకు 130 మందికి గౌరవ డాక్టరేట్ ఇచ్చినట్లు తెలిపారు. మర్రి రాజరత్నంకు గౌరవ డాక్టరేట్ అందడంపై కట్టంగూరుకు చెందిన వివిధ పార్టీల నాయకులను ఆయన్ను అభినందించారు.

మత్స్య సహకార సంఘం సభ్యత్వాల రద్దు

కనగల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కనగల్ మత్స్య సహకార సంఘంలోని ఐదుగురిపై అనర్హత వేటు పడింది. జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం.చరిత ఈ మేరకు సభ్యత్వాలను రద్దు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కనగల్ మత్స్య సహకార సంఘం కార్యదర్శి నక్క తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శాఖాపరమైన విచారణ చేపట్టారు. ఈ మేరకు దర్వేశిపురం గ్రామానికి చెందిన బుక్క అంజయ్య, పొలగోని వెంకటయ్య, బుక్క నాగరాజు, బుక్క శ్రీను కనగల్ గ్రామానికి చెందిన నక్క శ్రీను సభ్యత్వాలను తొలగించినట్లు పేర్కొన్నారు. వీరంతా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్నారని తెలిపారు.

యువత సన్మార్గాన్ని ఎంచుకోవాలి

● నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

నార్కట్‌పల్లి, తిప్పర్తి, నాంపల్లి, శాలిగౌరారం, కేతేపల్లి, కట్టంగూరు, కనగల్, చిట్యాల, మునుగోడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు బాగుండాలం టే యువత సన్మార్గాన్ని ఎంచుకోవాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అ న్నారు. ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్‌లో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని పలు మండలా ల్లో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీతో పాటు ప లువురు సీఐలు మాట్లాడుతూ మీపై ఎన్నో ఆశలు పెట్టుకుని కష్టపడు తూ మిమ్మల్ని చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని యువత కు సూచించారు. కానీ కొందరు యువకులు చెడు స్నేహాల కారణంగా పెడదారి పడుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థు ల్లో క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చాలనే సంకల్పంతో ఎస్పీ మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. యువత చెడు మార్గాలను వెళ్లకుండా ఉండాలని సూ చించారు. యువత ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దాని కోసం శ్రమించాలని సూచించారు.


నార్కట్‌పల్లిలో కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి


కనగల్: కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ వెంకటయ్య, ఎస్ఐ విష్ణుమూర్తి

● నార్కట్‌పల్లిలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీలను డీఎస్పీ శివరాంరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ, ఎస్ఐలు నాగరాజు, క్రాంతికుమార్, పాఠశాల హెచ్‌ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

● చిట్యాలలో కబడ్డీ పోటీలను డీఎస్పీ శివరాంరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐ ధర్మా పాల్గొన్నారు.

● నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కబడ్డీ పోటీలను నాంపల్లి సీఐ నవీన్‌కుమార్ ప్రారంభించారు. గ్రామాల్లో ఉన్న యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శోభన్‌బాబు, పోలీస్ సిబ్బంది, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

● శాలిగౌరారం జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలను సీఐ కె.కొండల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.సైదులు, ఏఎస్ఐ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుళ్లు సయ్యద్ నజీరుద్దీన్, శ్రీనివాస్, ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్, నాయకులు సందీప్, అంకిరెడ్డి రాజేష్, పాల్గొన్నారు.

● కేతేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో కబడ్డీ పోటీలను ఎస్ఐ ఎ.శివతేజగౌడ్ ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు

● కట్టంగూరులోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఐ రవీందర్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. క్రీడలతో యువత తమలో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో అంబటి అంజయ్య, పోలీసు సిబ్బంది సతీష్, శంకర్ పాల్గొన్నారు.

● కనగల్, మునుగోడులో చండూరు సీఐ వెంకటయ్య కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువకులు గంజాయి, ధూమపానం, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.విష్ణుమూర్తి, ఏఎస్ఐ కె.నర్సింహారెడ్డి, రైటర్ రమేష్, పీసీ రమేష్‌నాయక్, వెంకట్‌రెడ్డి పీఈటీలు నర్సిరెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

● అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన



నల్లగొండలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న ఎండీ సలీం

నల్లగొండరూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, అక్రమ అరెస్టులు నిలిపివేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం డిమాండ్ చేశారు. వీఆర్ఎల అక్రమ అరెస్టులను నిరసిస్తూ వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం నియామకాలు చేపట్టాలని మంత్రికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన జేఏసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తాతల కాలం నాటి నుంచి గ్రామాల్లో అనేక సేవలు చేసి వయసు పైబడిన వారి వారసులకు అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. లేనిచో ప్రజలందరితో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సత్తయ్య, సత్యనారాయణ, నగేష్, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణతో మాదిగలకు న్యాయం


నల్లగొండలో ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు లక్ష్మయ్య

నల్లగొండటౌన్, నార్కట్‌పల్లి, కట్టంగూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం వేసిన కమిటీని శాసనసభలో ఆమోదించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల పైగా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తూ ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బుర్రి యాదయ్య, ఏర్పుల రవి, దుబ్బ అ శోక్ సుందర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రూప, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, నాయకులు కొత్తపల్లి మధు,పెరిక అంజయ్య, కిన్నెర అంజి, పెరిక హరిప్రసాద్, పెరిక అంజయ్య, పెరిక హరిప్రసాద్, తొలకొప్పుల గిరి, ఏర్పుల శ్రవణ్ కుమార్, బొజ్జ రాజు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి, కట్టంగూరు: నార్కట్‌పల్లిలోని బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంలతో కూడిన ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, నాయకులు దూదిమెట్ల సత్తయ్య, ఐతరాజు యాదయ్య, సట్టు సత్త య్య, కొంపల్లి సైదులు, జెరిపోతుల భరత్, దోసపాటి కోటయ్య, లిం గాల రాములు, వేముల నర్సింహ, సమద్, ప్రసాద్, బిక్షమయ్య, గడ్డం పశుపతి పాల్గొన్నారు.

కట్టంగూరులోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన యూత్ సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ, మర్రి రాజరత్నం, మేడి విజయ్, ఉట్కూరి శ్రీను, షైనం అంబేద్కర్, వెంకన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ డైరెక్టర్‌కు పరామర్శ..

కేతేపల్లి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న కేతేపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ సుంకరి కేశయ్యను ఆయన స్వగ్రామం బొప్పారంలో బుధవారం టీపీసీసీ నాయకుడు దైద రవీందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేశయ్యతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, గాయాల తీవ్రతలను దైద రవీందర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయ కులు నాయకుడు జి.రవీందర్‌రెడ్డి, నాయకులు కుంభం శివయ్య, సో మయ్య, ఆకుల ప్రభాకర్, కిష్టయ్య, నాగరాజు, సత్తయ్య ఉన్నారు.

అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కట్టంగూరు: తన తండ్రి పేరు మీద ఉన్న భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని చెరుకు మల్లయ్య కోరారు. నల్లగొండలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 127లో 2.18 ఎకరాలు తన తండ్రి చెరుకు మారయ్య ఉంది. ఆ భూమిని గ్రామానికి చెందిన చెరుకు శ్రీశైలం, చెరుకు సైదులు నకిలీ సర్టిఫికెట్లు పెట్టి అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై విచారణ జరిపించి వారి పట్టాను రద్దు చేయడంతో పాటు వారిపై చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఆహారంలో అయోడిన్ తీసుకోవాలి

నార్కట్‌పల్లి: ఆహారంలో అయోడిన్‌ను తీసుకోవాలని డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ రామరాజు అన్నారు. పౌష్టికాహారంలో అయోడిన్ ప్రాముఖ్యతపై మండలంలోని బీవెల్లెంల జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అయోడిన్ లోపం వల్ల జరిగే నష్టాలపై డాక్టర్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నర్సింహ, నరేష్‌కుమార్, సురేష్‌బాబు, ఆశా సిబ్బంది, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తాను సన్మానించిన దళిత యువకులు

చిట్యాలరూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించిన సందర్భంగా గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని చిట్యాల మండలం ఉరుమడ్లలోని ఆయన నివాసంలో గ్రామ దళిత యువకులు సన్మానించారు. మర్యాదపూర్వకంగా యువకులు చైర్మన్‌ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం సహకరించడం అభినందనీయమని అన్నారు. దళిత యువకులు చైర్మన్‌తో అన్నారు. ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జన్నపాల శ్రీను, పట్ల జనార్ధన్, మేడి రమేష్, జన్నపాల రాము, మేడి రాజేష్, వసుకుల స్వామి, కురుపటి నాగరాజు, చంటి, అరవింద్ పాల్గొన్నారు.

కార్పొరేట్ ఊడిగం చేస్తున్న కేంద్రం

● సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

గట్టుప్పల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ శక్తులకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఊడిగం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ స్థాయి సీపీఎం ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోదీ విధానాలను నిరసిస్తూ ఈ నెల 10వ తేదీన ఇందిరాపార్కు దగ్గర నిర్వహించే ధర్నాను అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేషం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, నాయకులు నాంపల్లి చంద్రమౌళి, సాగర్ల మల్లేశం, ఏర్పుల యాదయ్య, ధనుంజయ, ముత్యాలు, లింగస్వామి, సుధాకర్, వెంకటేశం, నగేష్, నరసింహ పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

నాంపల్లి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల బలోపేతం కోసం కృషి చేయాలని సంఘబంధం మండల అధ్యక్షురాలు జబిన్‌సుల్తానా అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సంఘం గ్రూపు లీడర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అందించే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేయాలని అన్నారు. ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. అనంతరం ఆ సంఘాల ఉత్తమ లీడర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో వీవోఏ సైదాబేగం, సభ్యులు వీరమళ్ల శ్వేత, కల్పన, ఉష, అరుణ, సుజాత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడమే లక్ష్యం

చండూరురూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడమే పీఆర్‌ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ సభ్యురాలు భూతరాజు ధనలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని బంగారుగడ్డ గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడిన లాస్ట్ మినెట్ రివిజన్ పుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నిపుణులతో పదవ తరగతి పరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను నాలుగేళ్లుగా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామలింగయ్య, ఉపాధ్యాయులు అరుణ, టి.వెంకటేశ్వర్లు, బాబమ్మ, తులసి, శోభ, ఫౌండేషన్ సభ్యులు ఇరిగి రామకృష్ణ, పల్లె రాజు, పల్లె చరణ్, చింటు తదితరులు పాల్గొన్నారు.


● స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ: ఆడపిల్లలు చదువు అవనికి వెలుగు అని, విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ తారక్‌రామన్ అన్నారు. గురువారం కస్తూర్బాగాంధీ పాఠశాలలో పీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ తెల్లం పాండురంగారావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు ఉన్నత లక్ష్యం చేరాలంటే కష్టపడి చదవినట్లయితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

'ప్రభుత్వ అస్పష్ట విధానాలతో రైతుల ఇబ్బందులు'

శాలిగౌరారం, ఫిబ్రవరి 6 ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అస్పష్ట విధానాలతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు మామిడి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సగం మంది రైతులకే రుణమాఫీ చేశారని, రైతు భరోసా రూ.12 వేలకే పరిమితం చేశారని విమర్శించారు. రూ.2లక్షలు పైబడిన రైతుల రుణమాఫీ పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాధవరం గ్రామ నీటి సంఘం మాజీ అధ్యక్షుడు దొంతురి యాదయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నల్లగొండ
5
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.131	210	240
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 32.0 । కనిష్ఠం 19.4



పౌల్ట్రీ అప్రమత్తం

- ఇతర జిల్లాల్లో అంతుచిక్కని వ్యాధితో కోళ్లు మృత్యువాత
- ఉమ్మడి జిల్లాలో అప్రమత్తమైన పశుసంవర్ధకశాఖ
- ప్రతీ ఫాంను తనిఖీచేస్తున్న వైద్యులు
- అవసరమైతే నమూనాల సేకరణ
- వాతావరణ మార్పుతోనే కోళ్ల మృతి అని ప్రాథమిక నిర్ధారణ

నల్లగొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో అంతుచిక్కని వ్యాధులతో కోళ్లు మృత్యువాత పడుతుండటంతో ఉమ్మడి జిల్లాలో పశుసంవర్ధకశాఖ అప్రమత్తమైంది. ప్రతీ కోళ్ల ఫామ్‌ను సందర్శించాలని జిల్లా వైద్యులను రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో ఉమ్మడి జిల్లాలో వైద్యులు కోళ్ల ఫామ్‌లను తనిఖీ చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో మొత్తం 80లక్షల వరకు బ్రాయిలర్ కోళ్ల పెంపకం జరుగుతోంది. ప్రధానంగా యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా కోళ్ల ఫామ్‌లు ఉన్నాయి. ఇతర జిల్లాలో కోళ్లు మృత్యువాత పడుతుండటంతో గురువారం రాష్ట్ర పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ హైదరాబాద్‌లో కోళ్ల ఫామ్‌ల యజమానులతో సమావేశమయ్యారు. ఎప్పటికప్పుడూ సమాచారం ఇవ్వాలని ఆయన వారికి సూచించారు. ఇదిలా ఉండగా, అధికారికంగా ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోళ్లు మృతిచెందినట్టు సమాచారం లేదని వైద్యులు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని ఓ గ్రామంలో 12వేల కోళ్లకు పైగా ఇటీవల మృతిచెందినట్టు వార్తలు వచ్చాయి. అయితే దీన్ని అధికారికంగా ధ్రువీకరించలేదు. కట్టంగూరు మండలంలో రెండు రోజులు క్రితం 200 కోళ్లు మృతిచెందినట్టు సమాచారం. ఏ వ్యాధితో అవి చనిపోయాయో తేలలేదు. ఇప్పటి వరకు ఆ రైతు కోళ్ల ఫామ్ నుంచి వైద్యులు నమూనాలు సేకరించలేదు.

వాతావరణంలో మార్పే కారణమా

ఇటీవల వాతావరణంలో ఒక్కసారిగా మారింది. ఉదయం మంచు, చలి ఎక్కువగా ఉంటుండగా, ఆ తరువాత ఎండ వేడిమి అధికమైంది. అందుకే కోళ్లు మృతిచెందుతున్నట్టు తెలుస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో వాతావరణ మార్పును కోళ్లు తట్టుకోవడం లేదని మిగతా 7వ పేజీలో...

వైద్యులు కోళ్ల ఫామ్‌లను తనిఖీచేస్తున్నారు

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో పాటు రాష్ట్ర స్థాయి అధికారుల వీడియో కాన్ఫరెన్స్, ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. డాక్టర్లు, పౌల్ట్రీ రైతులతో సమావేశం నిర్వహించి వివరాలు సేకరిస్తున్నాం. ఇప్పటి వరకు జిల్లాలో ఎక్కడా కోళ్లు చనిపోలేదు. డాక్టర్లు కోళ్ల ఫామ్‌లను సందర్శించి అవసరమైతే నమూనాలు కూడా సేకరిస్తున్నారు. పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

డాక్టర్ భాద్రి, పశుసంవర్ధకశాఖ జేడీఏ, నల్లగొండ జిల్లా



స్థానిక సంస్థల ఎన్నికలు ఒకేసారి

- సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం
- సర్పంచ్‌తోపాటు మండల, జడ్పీలకు ఎన్నికలు
- ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా యంత్రాంగాలకు ఆదేశాలు
- పల్లెల్లో నెలకొన్న రాజకీయ సందడి

పల్లెల్లో స్థానిక సంస్థల హడావుడి నెలకొంది. ప్రభుత్వం బీసీ కులగణన, రిజర్వేషన్లపై ప్రకటన చేయడంతో ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా రావొచ్చన్న సందేశం పార్టీ నేతల్లో మొదలైంది. అయితే రాజకీయ పార్టీల నేతలు మాత్రం మొదటగా సర్పంచుల ఎన్నికలు నిర్వహిస్తారా? మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు ఉంటాయా? అనే సందిగ్ధంలో పడ్డారు. ప్రభుత్వం మొదటగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి..., తర్వాత మిగతా వాటిని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నేతలు భావిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలపై ఇటీవల ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగాలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. అయితే ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సర్పంచ్‌తోపాటు మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు కూడా వెనువెంటనే వచ్చే అవకాశం ఉందన్న సందేశాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యంలో సర్పంచ్‌తోపాటు మండల, జడ్పీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించే అవకాశం ఉంటుందని జిల్లా అధికార యంత్రాంగం కూడా ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాయంత్రాంగం ఇప్పటికే ఓటరు జాబితాలు సిద్ధం చేసుకోగా, ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్‌తోపాటు సిబ్బంది నియామకాలపై సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని కూడా నిర్వహించింది. ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఖరారు, పోలింగ్‌స్టేషన్ల ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించింది. స్థానిక సంస్థల ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో పలు రాజకీయ పార్టీల్లోని ఆశావహుల్లోనూ హడావుడి మొదలైంది. ఈ సారి ఎలాగైనా ఎన్నికల్లో పోటీ చేయాలని తపన పడుతున్నారు. అయితే అధిష్ఠానాలు ఎవరికి అవకాశం ఇస్తాయని పక్కనపెడితే నేతలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై అంచనాలు వేసుకుని పల్లెల్లో పార్టీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

ప్రత్యేక అధికారుల పాలనకు ఏడాది పూర్తి

స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం పల్లెల్లో ప్రత్యేక పాలక కొనసాగుతోంది. గ్రామపంచాయతీల్లో, మండల పరిషత్ , జిల్లా పరిషత్‌ల్లోనూ ప్రత్యేక అధికారులు కొలువుదీరారు. గ్రామపంచాయతీల పదవీకాలం ముగిసి సంవత్సరం పూర్తయింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆశిస్తున్నాయి. ఓటర్ల తుది జాబితాను ప్రకటన అనంతరం రిజర్వేషన్ల వివరాలు ప్రభుత్వం ఎన్నికల సంఘానికి అందించాల్సి ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ(ఎస్సీ, ఎస్టీ, బీసీ) కలుపుకుని 50శాతం రిజర్వేషన్లు మించరాదని సుప్రీం కోర్టు ఆదేశాలున్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ ఎలాగుంటుందన్న అంశంపై స్థానికంగా తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రభుత్వం నిర్వహించిన కులగణన ఆధారంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుందని ప్రకటించింది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రక్రియ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో నిర్ణయించేందుకు ప్రభుత్వం.. మిగతా 7వ పేజీలో..



సమావేశంలో మాట్లాడుతున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

స్వల్పకాలిక రకాలు ఎంచుకోవాలి

జేడీఏ శ్రవణ్‌కుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రైతులు యాసంగిలో స్వల్పకాలిక రకాలను ఎంచుకొని 20 నుంచి 25 రోజుల్లో నాట్లు వేయాలని జేడీఏ పి.శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్, కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన శాస్త్రవేత్త సీహెచ్.రాజగౌడ్, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త ఎ.రాములమ్మతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో వరి నారు పోయడానికి నవంబరు 17 నుంచి డిసెంబరు 20 వరకు అనుకూలమన్నారు. అంతకంటే ముందు నారు పోయడం వల్ల పిలక దశలో చలితీవ్రత కారణంగా పైరు ఎదగక తల్లికర్ర ఈతకు వచ్చే అవకాశం ఉందన్నారు. స్వల్పకాలిక రకాలు 40 నుంచి 45 రోజులు ముదురు నాటు వేస్తే ఈ సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు దమ్ము చేసినప్పుడు డీఏపీ వేసిన తరువాత యూరియాను వేయకపోవడం వల్ల అదేవిధంగా పొలంలో భాస్వరం నిల్వలు అధికమై తల్లికర్ర ఈతకు వస్తుందన్నారు. యాసంగిలో చలి, చౌడు, నీటి ఎద్దడి, యాజమాన్య లోపంతో ఈ సమస్య తలెత్తుతుందన్నారు. తల్లికర్ర ఈతను గమనిస్తే ఎకరాకు బూస్టర్ డోస్‌గా 30 నుంచి 35కిలోల యూరియా వేయాలన్నారు. జింక్‌లోపాన్ని గమనిస్తే జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి 10రోజుల్లో రెండు మార్లు పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఎస్.శ్రీనివాస్, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : డీఈవో

వేములపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని డీఈవో భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, హాస్టల్‌ను ఆయన తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు స్వచ్ఛమైన నీటిని వినియోగిస్తూ పరిశుభ్ర భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతీ ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్‌ను కేటాయిస్తూ ఎప్పటికప్పుడు వారి సామర్థ్యాన్ని పరీక్షించాలన్నారు. ఏదైనా సబ్జెక్ట్‌లో వెనుకబడితే ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు ఎలాంటి ఆందోళన గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి : పల్లా

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో అధిక స్థానాల్లో పోటీచేసి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. బీసీ కులగణనతోపాటు ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ తీర్మానంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ ద్వారా చట్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నాయకులు పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్‌రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, లొడంగి శ్రావణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, ఆర్.అంజయ్యచారి, బొల్లురి నర్సింహ, పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



రాములబండ పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నల్లగొండ మండల పరిధిలోని రాములబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీచేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, వసతులను పరిశీలించారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. అదే విధంగా వైద్య పరీక్షలతో పాటు ఓపీ సేవలను పెంచాలని సూచించారు. డాక్టర్ ఎండి.అబ్దుల్ జమీర్ మాట్లాడుతూ, హెచ్‌ఆర్, స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. దీంతో ఆమె స్పందించి తక్షణమే స్టాఫ్‌ను కేటాయిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీటీపీవో డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, ఎంపీడీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం వ్యాక్సిన్ నిల్వచేయాలి

● డీఎంహెచ్‌వో శ్రీనివాస్



మునుగోడు పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

మునుగోడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రుల్లో వివిధ రకాల వ్యాక్సిన్లను నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులు, గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ వైద్య పథకాలను సక్రమంగా అమలు చేయాలని, అలసత్వం చూపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ నర్మద, డాక్టర్ మాధురి, పీహెచ్‌వో అలివేలు మంగ, హెచ్‌ఈవో అశ్వక్ అహ్మద్, ఆరోగ్య సహాయకులు ఎన్.అశోక్, వీరశేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బంజారాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలి

ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రాములు నాయక్

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బంజారాలకు 10 శాతం రిజర్వేషన్ కలించాలని ఆల్‌ఇండియా బంజార సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు (ఏఐబీఎస్ఎస్) నపావత్ రాములు నాయక్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. జనాభాకు తగ్గట్టుగా బంజారాలకు చట్టసభల్లో సీట్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సమ్మేళనానికి సీం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించామని తెలిపారు. బంజారాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, ఏఐబీఎస్ఎస్ నాయకులు ఎల్.పాండునాయక్, భగవాన్ నాయక్, సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంగోతు ప్రవీణ్‌నాయక్, బాబునాయక్, భాస్కర్‌నాయక్, భిక్షపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో సంబంధాలు మెరుగు



కబడ్డీ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

హాలియా, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): క్రీడా పోటీలతో గ్రామాల్లో స్నేహ సంబంధాలు మెరుగవుతాయని, మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. గురువారం హాలియాలోని భారతీయ సాంస్కృతిక విద్యామందిర్‌లో 'మిషన్ పరివర్తన్ యువత తేజ'లో భాగంగా జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామీణ యువకులకు ఇలాంటి క్రీడా పోటీలు యువతను క్రమశిక్షణతో సన్మార్గంలోకి నడిపిస్తాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. 'మిషన్ పరివర్తన్ యువతేజ' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 300 టీంలు పేర్లు నమోదు చేసుకున్నాయన్నారు. మండలాల్లో గెలుపొందిన వారికి డివిజన్ పరిధిలో, డివిజన్‌లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం ఎస్పీ కబడ్డీ ఆడి యువకులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్ఐలు గోపాల్‌రావు, ప్రసాద్, సిబ్బంది యాదయ్య, శ్రవణ్, శేఖర్, ఎంఈవో గుండా కృష్ణమూర్తి, పీఈటీలు యడవల్లి రాంబాబు, కర్తయ్య, వెంకట్‌రాంరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా 10న ధర్నా



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

సీపీఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి

దేవరకొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకానికి గత ఏడాది రూ.86వేల కోట్లు మాత్రమే కేటాయించి రూ.63 వేల కోట్లే ఖర్చు చేశారన్నారు. ఉపాధి కూలీలకు 200రోజుల పనిదినాలు కల్పించి రూ.700 కూలీ గిట్టుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య, నాయకులు నల్ల వెంకటయ్య, రాములు, నాగరాజు, కృష్ణయ్య, విజయ్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్, బుడిగె వెంకటేష్, బిజిలి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

'తప్పుల తడకగా బీసీ కులగణన'

కట్టంగూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడకగా, గందరగోళం ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ అన్నారు. గురువారం కట్టంగూరులో విలేకర్లతో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో 98 శాతం కులగణన పూర్తయినా, అర్బన్, పట్టణ ప్రాంతాల్లో నామమాత్రంగా జరిగిందన్నారు. హైదరాబాద్‌లో 40శాతం కూడా కులగణన జరగలేదన్నారు. బీసీల రిజర్వేషన్ దెబ్బతీసేందుకు ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపిస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జానారెడ్డి కులగణనను తప్పుదోవ పట్టించారన్నారు. గందరగోళంగా మారిన కులగణన సర్వేను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎర్ర శ్రీఅలీగౌడ్, కార్యదర్శి గిరగాని భిక్షపతి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలు జయప్రదం చేయాలి



మిర్యాలగూడలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మిర్యాలగూడ, దామరచర్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నల్లగొండలో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించే ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడ, దామరచర్లలో గురువారం మహాసభల కరపత్రాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు.మూడేళ్లుగా ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. మేథావులు, యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మిర్యాల గూడలో నాయకులు జగన్, సైదానాయక్, ప్రసన్న, వీరన్న, సంపత్, మణి, అఖిల్, బన్ని దామరచర్లలో అమీన్, విఘ్నేష్, అభిషేక్, విశాన్, మహేష్ హర్షిత, పింకి, అశ్విని, త్రివేణి, ప్రియాంక, అంకిత తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న ఆంజనేయులు

హాలియా, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): హాలియాలోని సీతారామ చంద్రస్వామి ఆలయంలో నిర్మిస్తున్న ఆంజనేయ ఆలయ నిర్మాణానికి ఎన్ఎసీఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు రూ.1,00,116 విరాళం అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావుకు గురువారం నగదులు అందించినట్లు చెప్పారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు నల్లగొండ చంద్రయ్య, మంగమ్మ జ్ఞాపకార్థం విరాళం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాకునూరి నారా యణగౌడ్, గౌని రాజారమేష్ యాదవ్, వడ్డే సతీష్‌రెడ్డి, బాలరాజు యాదవ్, సభ్యులు ఆకుల శ్రీను, లోకసాని శ్రీను, కోట్య, చిట్టిమళ్ల శివ, బండి కిరణ్, కేసాని రాజేష్ పాల్గొన్నారు.

ఎత్తి పోసేదెలా?

- రెండున్న నెలలుగా మరమ్మతుకు నోచని ఎల్-16 ట్రాన్స్‌ఫార్మర్
- ప్రశ్నార్థకంగా మారనున్న 1,152 ఎకరాల ఆయకట్టు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

ఎత్తిపోతల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో రైతులకు ఇబ్బందులకు తప్పడం లేదు. పాలకులు మారుతున్నా వారు చేసిన వాగ్దానాలు మాత్రం అమలు కాకపోవడంతో ఎత్తిపోతల నిర్వహణ నిత్యం సమస్యల్లోనే కొన సాగుతోంది.

(ఆంధ్రజ్యోతి- వేములపల్లి)



ఎల్-16(శ్రీలక్ష్మీనరసింహస్వామి) ఎత్తిపోతల పథకం



కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

మండలంలోని తిమ్మారెడ్డిగూడెం, మొల్కపట్నం, శెట్టిపాలెం, పచ్చారిగడ్డ గ్రామ శివారు లోని సుమారు 1,152 ఎకరాలకు నీరందించేందుకు మిర్యాలగూడ మండల శివారులోని పచ్చారిగడ్డ సమీపంలో నాగార్జున సాగర్ ఎడమకాల్వపై ఎల్-16(శ్రీ లక్ష్మీన రసింహ స్వామి) ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారు. రెండున్నర నెలల క్రితం ఎల్-16 ఎత్తిపోతలకు విద్యుత్ సరఫరా చేసే 500కేవీ సామర్థ్యం గల ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతుకు గురికాగా లిఫ్ట్ వృథాగా పడి ఉంది. ఆయకట్టు తల భాగంలో సాగర్ ఎడమ కాల్వ నిండా నీరు ప్రవహిస్తున్నప్పటికీ పంట పొలాలకు నీరందే పరిస్థితి లేకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. దీని సమీపంలోని ఎల్-17 వరద జలాలు, బోరుబావులు ఆధారంగా ఆయకట్టు కింద సాగు చేపడుతున్నప్పటికీ కొద్ది రోజులుగా ఎండలు తీవ్రరూపం దాలుస్తుండడంతోపాటు వరి పొట్టదశకు చేరడంతో నీరందక పంటలు వాడిపట్టే దశకు చేరాయి. మరోవైపు ఎత్తిపోతల నీరు అందక పోవడంతోపాటు భూగర్భజలాలు అడుగంటడడంతో బోరుబావులు ఆగిపోస్తుండడం రైతులను ఆందోళనకు గురి చేస్తుంది. అలాగే ఎల్-16 కాల్వ నీటితో గత కొంతకాలంగా జలకళలతో సంతరించుకున్న తిమ్మారెడ్డిగూడెం పరిధిలోని జగ్గన్ చెరువుకు నీరందక ఒట్టిపోయింది. దీంతో సమీప బోరుబావుల పరిధిలో భూగర్భజలాలు తగ్గడంతో ఆగిపోస్తుండడంతో పంట ఎక్కడ చేతికందదోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ట్రాన్స్ ఫార్మర్‌కు మరమ్మతుల చేపట్టకపోవడంతో పంట చివరి దశలో ఎండిపోయి ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆయా గ్రామాల పరిధిలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసి ఎత్తిపోతల ద్వారా నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేపట్టాలి



ఎల్-16 ఎత్తిపోతల పథకంలోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురికావడంతో 2 నెలలుగా లిఫ్ట్ నిర్వ హణ నిలిచిపోయింది. దీంతో చివరి ఆయకట్టుకు నీరం దక పోవడంతోపాటు గ్రామాల్లో చెరువు ఎండిపోయి బోరు బావులు ఆగిపోస్తున్నాయి. ఇదే పరిస్థితి మరో కొద్ది రోజులు కొన సాగితే పంటలు ఎండిపోయే ప్రమాదం పొంచి ఉంది. అధికారులు ట్రాన్స్ ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టాలి.

-మేకల వాసుదేవరెడ్డి, రైతు,తిమ్మారెడ్డిగూడెం,

టెండర్ పూర్తయిన వెంటనే మరమ్మతులు చేపడుతాం

ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో టెండర్‌ను పిలిచాం. నేడు టెండర్ ఓపెన్ పూర్తి కానున్నది. వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టి లిఫ్ట్ పునరుద్ధరణ చేసి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

-పాండునాయక్, ఏఈఈ

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా చంద్రశేఖర్‌రెడ్డి



హాలియా, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా హాలియా పట్టణానికి చెందిన జూలకంటి చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. చంద్రశేఖర్ రెడ్డి ఏబీవీపీలో క్రియాశీలకంగా పని చేయడమే కాక బీజేపీ మండలాధ్యక్షుడిగా, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా వివిధ బాధ్యతలను నిర్వర్తించారు. పార్టీ తన పై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమించినందుకు పార్టీకి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, సీనియర్ నాయకులు చెన్ను వెంకట్ నారాయణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చల్లమల వెంకట్‌రెడ్డి, జిల్లా, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

ఆర్థిక సాయం

వేములపల్లి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన మోదుగు వెంకట్‌రెడ్డి ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి రూ.లక్ష నగదదు డీఈ శ్రీనివాససుధీర్‌కుమార్, ఏడీఈ కె. రవీందర్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని ఆదుకునేందుకు విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు కలిసి సాయం అందించినట్లు చెప్పారు. ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో ఏఈ నాగరాజు, సబ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, లైన్‌మన్లు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

క్రీడలతో యువతలో చైతన్యం

- మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో క్రీడ పోటీలు



మిర్యాలగూడలో పోటీలు ప్రారంభించి మాట్లాడుతున్న సబ్ కలెక్టర్‌అమిత్ నారాయణన్, పక్కన డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు, ఎస్ఐలు



పెద్ద అడిశర్లపల్లిలో బహుమతులు అందజేస్తున్న కొండమల్లేపల్లి సీఐ ధనంజయ్, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నేటితరం యువతలో క్రమశిక్షణతో కూడిన క్రీడా చైతన్యం బలపడాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్ అన్నారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను డీఎస్పీ రాజశేఖర్‌రాజుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత క్రీడలపై ఆసక్తి పెంచుకోవడంతో శారీరక దృఢత్వంతోపాటు క్రీడా చైతన్యం, పట్టుదల పెరుగుతుందన్నారు. మండల స్థాయి విజేతలకు మొదటి బహుమతిగా రూ. 5 వేల నగదు, ద్వితీయ స్థానానికి రూ. 2,500, తృతీయ స్థానంలో నిలిచిన టీంకు 1,500 నగదు బహుమతితో పాటు జ్ఞాపిక అందజేశారు. విజేతలను డివిజన్, జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసి ఈనెల 10 నుంచి 16వతేదీ వరకు డివిజన్, జిల్లాస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో సీఐలు నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు సైదిరెడ్డి, రాం బాబు, లోకేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, పీడీలు, సిబ్బంది పాల్గొన్నారు.

- నిడమనూరు : మండల కేంద్రంలో క్రీడా పోటీలను మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు ప్రారంభించారు. మండలం నుంచి 19 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్ఐలు గోపాల్‌రావు, ప్రసాద్, పీఈటీలు లచ్చయ్య, షరీఫ్, సయ్యద్, కేఎస్ఎన్‌రాజు పాల్గొన్నారు.
- కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో యువతకు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు కొండ మలేపల్లి సీఐ ధనుంజయ్య బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రామ్మూర్తి, ఎంఈవో నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.
- పెద్దవూర: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో మండల స్థాయి కబడ్డీ పోటీలను సీఐ బీసన్న ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో గెలు పొటములు సహజమని, క్రీడలో స్పూర్తిని చాటాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, పోలీస్ సిబ్బంది, తొడిమ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.
- మాడ్గులపల్లి : మండల కేంద్రంలోని సెవెంత్‌డే స్కూల్‌లో క్రీడాపోటీలను ఎస్ఐ కృష్ణయ్య ప్రారంభించి మాట్లాడారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలన్నారు. ఏఎస్ఐ జాఫర్, కానిస్టేబుల్ సుదర్శన్, ఆసిఫా పాల్గొన్నారు.
- అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో మండల స్థాయి కబడ్డీ పోటీలను ఎస్ఐ శేఖర్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో వరలక్ష్మీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది అంజి, మంగ్యా, పాల్గొన్నారు.
- వేములపల్లి : మండల కేంద్రంలో కబడ్డీ పోటీలను హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌సింగ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఈటీలు వెంకట్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సుమన్, పోలీస్ సిబ్బంది చిన్నికృష్ణ, శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.
- చింతపల్లి : మండల కేంద్రంలో క్రికెట్ పోటీలను ఎస్ఐ యాదయ్య గురువారం ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
- గుర్రంపోడు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీలను ఎస్ఐ పసుపులేటి మధు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.
- పెద్దఅడిశర్లపల్లి : ఎ.మేడారం గ్రామంలో కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులువిజేతలకు బహుమతులు ప్రదా నం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యోల్గూరి చెన్నారెడ్డి, తేరటిపల్లి విఠల్, వైస్ చైర్మన్ మిర్యాల సత్యం, పాల్గొన్నారు.

లలితా సహస్రనామ శతకోటి పారాయణ యజ్ఞం



గిన్నీస్ రికార్డు పత్రాలు విడుదల చేస్తున్న కృపనిధి(గురువు) ట్రస్టు చైర్మన్ దంపతులు

చింతపల్లి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సాయిసన్నిధి సాయికృష్ణ గోకులంలో లలితా సహస్రనామ శతకోటి పారాయణ మహయజ్ఞం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గణపతి ప్రార్థన అఖండదీపారాధన, లలితాసహస్రనామ పారాయణ శత కోటి మహా యజ్ఞం కన్నుల పండువగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెంగళూర్‌కు చెందిన కృపానిధి(పీఠాధిపతులు) పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం పారాయణం చేయాలన్నారు. గిన్నీస్ బుక్ రికార్డు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం హిందువులందరూ సమైక్యంగా ఉండాలని ఆయన కోరారు. భక్తిభావం పెరగాలంటే సాయి సన్నిధిలో నిర్వహించే కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమాన్ని చూడటానికి నలగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, సాగర్, మాచర్ల నుంచి భక్తులకు తరలివచ్చి మొ క్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సామ్రాజ్యలక్ష్మి(బెంగళూర్), ట్రస్టు చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి పూరె కృష్ణయ్య, గోశాల ఇన్‌చార్జి కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ల శ్రీనివాస్, సుదర్శన్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గుర్రంపోడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో గుర్రంపోడులో గురువారం ఆ పార్టీ కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, గాలి రవికుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో మా వాటా తేల్చాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణలో మా వాటా ఎంతో తేల్చాలని తెలంగాణ రాష్ట్ర బేడ, బుడిగ జంగాల రాష్ట్ర నాయకులు చెలిమెండ్ల పద్మయ్య కోరారు. ఈ మేరకు గురువారం బుడిగ జంగాల ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 3 లక్షల జనాభా కలిగిన బేడ, బుడిగ జంగాలకు కనీసం 3 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వర్గీకరణ మొదటి కేటగిరీలో బుడిగ జంగాలను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పురాణపు యాదగిరి, వెంకటయ్య, రమణయ్య, రామచంద్రు జాకబ్ పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి: డీవైఎఫ్‌ఐ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు

హాలియా, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు డీవైఎఫ్‌ఐ అద్వర్యంలో హాలియాలో గురువారం 'సే నో టూ డ్రగ్స్' అనే ప్రచారంతో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం యువతను చైతన్యం చేయడం కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు, డ్రగ్స్‌ను నిర్మూలించడానికి ప్రభుత్వంతో పాటు డీవైఎఫ్‌ఐ కృషి చేస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లోకి కూడా విస్తరించిన ఈ మహమ్మారిని తరిమివేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తరి రామకృష్ణ, కోరే రమేష్, వర్షిత్, కార్తీక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థుల దుర్మరణం

- స్వగ్రామం కొండమల్లేపల్లిలో విషాద ఛాయలు



జ్ఞానేశ్వర్(ఫైల్)

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : రోడ్డుపక్కన నిలిపి ఉన్న డీసీఎంను ఢీకొని ఇద్దరు వైద్య విద్యార్థులు మృతి చెందారు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో బుధవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం .. నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన ఎన్ శశాంక్(19), నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లికి చెందిన జ్ఞానేశ్వర్(19)కు మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బీఎస్సీ ఏహెచ్‌ఎస్(అలైడ్ హెల్త్ సైన్సెస్)లో సీట్లు రావడంతో జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్టలో అద్దెగది తీసుకున్నారు. మొదటి సంవత్సరం కావడంతో గురువారం అవగాహన తరగతులు జరగాల్సి ఉంది. శుక్రవారం నుంచి రెగ్యులర్‌గా తరగతులు ప్రారంభం కానున్నాయి. ఇంతలోనే ఈ ఘోరం జరిగిపోయింది. బుధవారం అర్ధరాత్రి తరువాత మందుల కోసం జ్ఞానేశ్వర్, శశాంక్ బైక్‌పై గది నుంచి బయటకు వచ్చారు. వాహనంపై వచ్చిన వారు ప్రధాన రహదారిపైకి వచ్చి బస్టాండ్‌వైపు వేగంగా మళ్లగానే ఎదురుగా మలబార్ గోల్డ్ షాపు ముందు ఆగి ఉన్న డీసీఎంను వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరి తలలు పగిలి తీవ్ర రక్తస్రావం జరిగింది. చెవులు, ముక్కుల నుంచి రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. టుటౌన్ పెట్రోలింగ్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాలను జనరల్ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుల తండ్రులు గోపాల్‌రావు, కృష్ణయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ విజయభాస్కర్ కేసుదర్యాప్తు చేస్తున్నారు. పాలమూరులోని మర్లుకు చెందిన డ్రైవర్ వెంకటేశ్ డీసీఎంను నిర్లక్ష్యంగా అర్ధరాత్రి రోడ్డుపై పార్క్‌చేసి నిద్రపోయాడు. దీంతో డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొల్‌ముంతల ఎహాడ్ స్టేజీ సమీపంలోని రైతు వేదికలో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఉదయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టెక్నాలజీ అందిపుచ్చుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. బ్యాంకులు ఖాతాదారులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తారక మ్మ, వరలక్ష్మి, విడ్స్ స్వచ్ఛంద సంస్థ సలహాదారు గిరి, అంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



గిరిజనగర్‌తండా వద్ద స్పీడు బ్రేకర్ల ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న అధికారులు

దేవరకొండ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మండలం కొండభీమనపల్లి వద్ద కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి-167పై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏఈ కిరణ్ తెలిపారు. మండలంలోని బొల్లిగుట్ట, కొండభీమనపల్లి జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్లను గురువారం ఆయన ప్రారంభించారు. ప్రజా ప్రతినిధులు, పోలీస్ శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు కొండభీమనపల్లి, దేవరకొండ మీనాక్షి సెంటర్, పోలీస్‌స్టేషన్, పెద్దదర్గా వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఉపకార వేతనాల చెక్కుల అందజేత

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థులకు కల్పవల్లి ఉపకార వేతనాలకు సంబంధించిన చెక్కులను మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హైదరాబాద్‌కు చెందిన నెల్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్పవల్లి పేరుతో ప్రతి ఏడాది ఉపకార వేతనాలు అంద జేస్తున్నట్లు తెలిపారు. 8,9,10 తరగతుల్లో ప్రతిభ చాటిన ఎస్సీ ఎస్టీ బాలికలను చదువులో ప్రోత్సహించేందుకు ఒక్కో తరగతికి ఇద్దరు విద్యార్థులకు రూ.2వేలు, రూ.3 వేలు, రూ.4వేల చొప్పున చెక్కులను అందజేస్తారని ఎంఈవో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, సైదానాయక్, అశోక్ కుమార్, జానునాయక్, సరస్వతి , నీరజ, శ్రీనివాస్, సుధాకర్, నరసింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యా బోధన

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ర్థులకు నాణ్యమైన విద్యాబోధన అందుతుందని హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అన్నారు. గురువారం హాలియా కళాశాల అధ్యాపకులు నీరుడు సంజీవరెడ్డి, వర్కాల ఆదిరెడ్డి, డి.వెంకటేశ్వర్ నాయక్ మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్యా సంస్థల గురించి అవగాహన కల్పించారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పొందాలని సూచించారు. ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.